**ఇంటర్‌నెట్‌లో 'ఇంద్రప్రభ'**

www.indraprabha.com

వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చు. ఆన్‌లైన్ ద్వారా ప్రకటనలను ఇచ్చేందుకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 73864 93385

email :indraprabhaknr@gmail.com

నవతరం తెలుగు దినపత్రిక

# ఇంద్రప్రభ

నిజం మా ఆయుధం

**విలేకరులు కావలెను**

**ఇంద్రప్రభ** దినపత్రిక తెలుగు రాష్ట్రాలల్లో, జిల్లాల్లో, మండలాల వారిగా, విలేకరులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు, తెలుగు భాషా పరిజ్ఞానం కల్గి ఉండి, సామాజిక పరిసర ప్రాంతాలపై అవగాహన కల్గి ఉండి వాక్‌చాతుర్యం గల అభ్యర్థులకు విలేకరులుగా పనిచేయుటకు అవకాశం కల్పిస్తున్నాం

ఎడిటర్: బోనాల తిరుమల్ 73864 93385

: Published at karimnagar, Circulated in: Telangana

గురువారం 14-05-2026 సంపుటి : 15, సంచిక :320

పేజీలు. 8, వెల రూ. 3

## రైతులకు తీపి కబురు..

## ఖరీఫ్ మద్దతు ధర పెంపునకు

## కేబినెట్ ఆమోదం



ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో దేశవ్యాప్త రైతాంగానికి మేలు చేకూర్చేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాబోయే ఖరీఫ్ సీజన్‌ను పురస్కరించుకుని పంటల కనీస మద్దతు ధరను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రైతుల పెట్టుబడి ఖర్చుపై 50 శాతం అదనపు లాభం చేకూరేలా ధరలను సవరించారు. దీని ప్రకారం, సాధారణ రకం వరి క్వింటాల్‌కు రూ. 2,441 గా, గ్రేడ్-ఏ వరి క్వింటాల్‌కు రూ. 2,461 గా నిర్ణయించారు. ఈ మద్దతు ధరల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ఏకంగా రూ. 2.6 లక్షల కోట్లను కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధతను చాటుతోంది.వ్యవసాయ రంగంతో పాటు రవాణా, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేబినెట్ పెద్దపీట వేసింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఆధునీకరించేందుకు (అప్‌గ్రేడ్) ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ద్వారా అటు రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, ఇంధన భద్రత రంగంలోనూ పురోగతి సాధించేందుకు రూ. 37,500 కోట్లు కేటాయించారు. ఈ నిర్ణయం ఆ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి సరికొత్త ఊతం ఇవ్వనుంది.దేశవ్యాప్తంగా రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసే దిశగా మరో భారీ ప్రాజెక్టుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. సర్కేజీ -- ధోలేరా మధ్య సెమీ హై స్పీడ్ డబుల్ రైల్వే లైన్ నిర్మాణానికి ఆమోదం లభించింది. సుమారు రూ. 20,065 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు వల్ల ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడమే కాకుండా, సరుకు రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ మెగా ప్రాజెక్టుల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త వేగం అందుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఏసీబీ వలలో

## గంగాధర ఇన్‌చార్జ్ ఎస్ఆర్‌వో

## పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ

## అక్రమాల కేసులో అరెస్ట్



కరీంనగర్, మే 13(ఇంద్ర ప్రభ ) : రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి ఆరోపణలతో ప్రస్తుతం కరీంనగర్ జిల్లా గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎస్ఆర్‌వోగా విధులు నిర్వహిస్తున్న మండ కిరణ్ కుమార్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేయడం జిల్లాలో చర్చనీయాంశమైంది.వివరాల్లోకి వెళితే.. మండ కిరణ్ కుమార్ గతంలో పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా, అనంతరం ఇన్‌చార్జ్ ఎస్ఆర్‌వోగా పనిచేశారు. ఆ సమయంలో రిజిస్ట్రేషన్ సేవల పేరుతో ప్రజల నుంచి భారీగా అక్రమ వసూళ్లు జరిపినట్లు ఆయనపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ అధికారులు 2025 నవంబర్ 14న పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల సమయంలో రూ.1,06,500 నగదు లావాదేవీలకు సంబంధించిన అనుమానాస్పద వివరాలు, అక్రమ వసూళ్లకు సంబంధించిన పలు కీలక ఆధారాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అనంతరం కేసును లోతుగా దర్యాప్తు చేసిన ఏసీబీ అధికారులు మంగళవారం నిజామాబాద్‌లోని ఆయన నివాసంలో మండ కిరణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిసింది. ఈ ఘటనతో రిజిస్ట్రేషన్ శాఖలో కొనసాగుతున్న అవినీతి వ్యవహారాలపై మరోసారి తీవ్ర చర్చ ప్రారంభమైంది. భూముల రిజిస్ట్రేషన్లు, డాక్యుమెంట్ ప్రక్రియలలో ప్రజల నుంచి అధిక మొత్తాల్లో డబ్బులు వసూలు చేస్తూ కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ చర్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.అక్రమాలకు పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించి మరికొంతమంది అధికారుల పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు త్వరలో వెలుగులోకి వచ్చే అవకాశముంది.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం



ఇంద్ర ప్రభ పెగడపల్లి మే 13 రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నందగిరి రైతు వేదికలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొలాస పరిశోధన శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ వరి పంటలో తీసుకోవాల్సిన మెళుకువలను డిమాండ్లో ఉన్న సన్నవరి రకాలసాగు తక్కువ యూరియా వాడకం పంటల మార్పిడి ప్రకృతి వ్యవసాయం నిర్దేశించిన పురుగు తెగుళ్ల కలుపు మందుల వాడకంలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి పచ్చిరొట్ట పంటల సాగు నేల ఆరోగ్యం వంటి వివిధ అంశాల పై రైతులకు అవగాహన కల్పించటం జరిగింది అలాగే వ్యవసాయ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ వానకాలం నుండి యూరియా బుకింగ్ యాప్ ద్వార అదించడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో నందగిరి గ్రామ సర్పంచ్ రజిత వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్ నందగిరి గ్రామ రైతులు పాల్గొన్నారు

## బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను కలిసిన కొత్త పల్లి గ్రామస్తులు.

### వాగు పై వంతెన నిర్మించాలని వినతి



ఇంద్ర ప్రభ 13/05/2026/.బజార్ హత్నూర్,బజార్ హత్నూర్ మండలం లోని కొత్త పల్లి గ్రామస్తులు ఇటీవల బోత్ శ్యాసన సభ్యులు అనిల్ జాదవ్ ను కలిసి తమ ఆది వాసి గ్రామమైన కొత్త పల్లి గ్రామ వాగు పై వంతెన లేక వర్షా కాలం లో చాలా ఇబ్బంది గా ఉందని వర్షాలు వర్షా కాలం వచ్చిందంటే వాగు దాట లేక దాటే ప్రయత్నం లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దేవుడా నువ్వే దిక్కు అంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగు దాటే క్రమం లో ప్రాణాలు కోల్పోతున్నామని సమస్య విన్నవించారు. తక్షణమే మా గ్రామానికి వంతెన మంజూరు చేయాలనీ గ్రామస్తులు కోరగా శానుకూలం గా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే కొత్త పల్లి వాగు పై వంతెననిర్మిస్తామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు, హామీ తో గ్రామస్తుల మొహంలో ఆనందం వెల్లివెరిసింది.ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ నాయకులుబజార్ హత్నూర్ సర్పంచ్ పర్ష సాయన్న, డబ్బుల చంద్ర శేఖర్, చట్ల వినీల్, రాంకిసాన్,తదితరులు పాల్గొన్నారు,

## కేంద్ర మంత్రికి చట్టం చుట్టమా,,

## బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేయాలి

## రక్షణ సేన నాయకుడు మ్యాక్ వినోద్



గంగాధర, మే 13 (ఇంద్ర ప్రభ ) : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి సాయి భగీరథపై నమోదైన పోక్సో కేసు వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుల తీరుపై తెలంగాణ రక్షణ సేన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని తెలంగాణ రక్షణ సేన నాయకుడు మ్యాక్ వినోద్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలికపై మానసిక, లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై పోక్సో కేసు నమోదైనప్పటికీ ఇప్పటి వరకు అరెస్టు జరగకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోందన్నారు. సామాన్యులకు ఒక చట్టం, అధికారంలో ఉన్నవారి కుటుంబాలకు మరో చట్టమా అని ప్రశ్నించారు.పోక్సో వంటి తీవ్రమైన కేసుల్లో సాధారణంగా వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఈ కేసులో మాత్రం పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిందితుడిని కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే భావన ప్రజల్లో కలుగుతోందన్నారు. బాధిత కుటుంబం ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో కూడా గంటల తరబడి ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు.బాధితురాలికి న్యాయం చేయాల్సిన బాధ్యత ఉన్న కేంద్ర మంత్రి కుటుంబం నుంచి ఇలాంటి ఆరోపణలు రావడం దురదృష్టకరమని, రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వ్యక్తిగా బాధితురాలికి అండగా నిలవాల్సింది పోయి తన కుమారుడిని రక్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని మ్యాక వినోద్ అన్నారు.అదేవిధంగా ఈ కేసులో కఠినమైన సెక్షన్లు నమోదు చేయకుండా పోలీసులు నామమాత్రపు సెక్షన్లతో సరిపెట్టారని ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం నిందితుడికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయనే సందేహాలు మరింత బలపడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో చట్ట పరిపాలన అందరికీ సమానంగా ఉండాలంటే, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా వెంటనే నిందితుడిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేసింది. అలాగే బాధిత కుటుంబానికి పూర్తి భద్రత కల్పించి, కేసును వేగంగా విచారించాలని కోరారు.

## బండి భగీరథ్ దేశం దాటకూడదు:

## పోలీసులకు కవిత విజ్ఞప్తి



కేంద్ర మంత్రి బండి సంజయ్ తనయుడు సాయి భగీరథ్ పైన నమోదైన పోక్సో కేసు ఇప్పుడు రాజకీయంగా పెద్ద దుమారం రేపుతోంది. ఈ కేసు పైన బీఆర్ఎస్ నేత కవిత స్పందిస్తూ బీజేపీ తీరును తప్పుబట్టారు. లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె గట్టిగా కోరారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే చట్టం ముందు సమానమేనని ఆమె స్పష్టం చేశారు.నేరాలు చేసిన వారు విదేశాలకు పారిపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీసుల మీద ఉందని కవిత తెలిపారు. బీజేపీకి ఇలాంటి వారిని దేశం దాటించే అలవాటు ఉందని ఆమె విమర్శించారు. అందుకే బండి భగీరథ్ విషయంలో వెంటనే లుకౌట్ నోటీసులు జారీ చేయాలని పోలీసులను కోరారు. అతను విదేశాలకు వెళ్లకుండా అడ్డుకుంటేనే విచారణ పారదర్శకంగా జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.విచారణ వేగవంతం కావాలిఈ కేసులో బాధితులకు న్యాయం జరగాలంటే విచారణ నిష్పక్షపాతంగా ఉండాలని కవిత సూచించారు. అధికార పార్టీలో ఉన్న వారి పిల్లలు తప్పు చేస్తే రక్షించే ప్రయత్నం చేయకూడదని ఆమె హెచ్చరించారు. తెలంగాణ పోలీసులు ఈ కేసును సీరియస్ గా తీసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనివల్ల ప్రజలకు చట్టం మీద నమ్మకం పెరుగుతుందని ఆమె తన ప్రకటనలో వివరించారు.

## ఎస్సారెస్పీ కెనాల్ పరిశీలన



ఇంద్ర ప్రభ పెగడపల్లి మే13 జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలోని పోచమ్మ ఆలయం ముందు ఎస్సారెస్పీ కెనాల్ గైడ్వాల్స్ డ్రాప్ చెడిపోగా స్థానిక సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ సహకారంతో ఎస్సారెస్పీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చెడిపోయిన కెనాల్ కల్వర్టు డ్రాప్ పునర్నిర్మాణం చేపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ వార్డు సభ్యులు మ్యాక రాయమలు కుంటాల జమున లక్ష్మీకాంతం తడగొండ శ్రీలత సురేష్ ఉన్నారు

## విద్యాలయాల్లో విద్యా సదస్సుల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని విధిగా పెట్టాలి

### అర్జునపట్ల సర్పంచ్ లింగంపల్లి చంద్రశేఖర్

ఇంద్రప్రభ చేర్యాల మే 13:ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో విధిగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటాల్ని పెట్టాలని ప్రముఖ పర్యావరణ వేత్త,అర్జునపట్ల సర్పంచ్ లింగంపల్లి చంద్రశేఖర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.బుధవారం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో జరిగిన విద్యా వారోత్సవ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ,బడుగు, బలహీన వర్గాలకు అక్షరాలను పరిచయం చేసిన చదువుల తల్లిగా సావిత్రిబాయిపూలే కీర్తి గడించారని,ఆమె ఫోటో లేకుండా విద్యా సదస్సులు నిర్వహించడం సరికాదన్నారు.ఇప్పటికైన ఈ సత్యాన్ని ప్రజలకు తెలిజేయవలసిన బాధ్యత పాలకవర్గాలపై ఉందన్నారు.



## రైతులకు రవాణా ఇబ్బందులు కలగకూడదు: ఎంవీఐ, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని ఆర్డీవో సూచన



చేగుంట, మే 13: (ఇంద్రప్రభ ) మెదక్ జిల్లా, చేగుంట మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలోని డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని (పీపీసీ ) తూప్రాన్ ఆర్డీవో బుధవారం సందర్శించారు. కేంద్రంలో జరుగుతున్న వరి కొనుగోలు ప్రక్రియను స్వయంగా పరిశీలించిన ఆయన, ధాన్యం సేకరణ, రవాణాపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యం కేంద్రాల్లోనే నిలిచిపోకుండా ఉండేందుకు సకాలంలో మిల్లులకు తరలించాలని, అందుకోసం అదనపు లారీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలు ఎక్కడా ఆగకుండా లారీల అందుబాటును పెంచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ),పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకుని, ప్రైవేట్ వాహనాలను నియంత్రించి అవసరమైన లారీలను వెంటనే కొనుగోలు కేంద్రాలకు మళ్లించాలని ఆదేశించారు. రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో స్థానిక రెవెన్యూ అధికారులు, కొనుగోలు కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం: కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



చేగుంట, మే 13: (ఇంద్రప్రభ) మెదక్ జిల్లా, చేగుంట మండలం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేదలకు అండగా నిలిచే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం క్షేత్రస్థాయిలో సాకారం అవుతోంది. బుధవారం చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారు నిరుడి పుష్ప నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి ప్రతి ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ప్రజా పాలనలో పేదల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత అని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందే వరకు తమ కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చందాయిపేట సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా, ఉపసర్పంచ్ నాగేష్ గుప్తా, పంచాయతీ సెక్రటరీ కృష్ణ, చేగుంట ఉపసర్పంచ్ రఫీ, మార్కెట్ డైరెక్టర్లు మహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, గ్రామ సీనియర్ నాయకులు దండు మహేష్, బాస్ రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో బాధితులకు వేగవంతమైన సహాయం అందించాలి. భరోసా సెంటర్‌ను తనిఖీ చేసిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్

మెదక్ మే 13 (ఇంద్రప్రభ) మెదక్ జిల్లా, లైంగిక వేధింపులకు గురైన మహిళలు, బాలలకు భరోసా సెంటర్ ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌ను ఆయన సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించిన అదనపు ఎస్పీ.. పోక్సో కేసులు, లైంగిక వేధింపుల బాధితుల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, మానసిక కౌన్సిలింగ్, న్యాయ సహాయం, అవగాహన కార్యక్రమాల అమలు తీరును సమగ్రంగా పరిశీలించారు.లైంగిక దాడులు, వేధింపులకు గురైన మహిళలు, బాలల పట్ల సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. బాధితుల్లో భయాందోళనలు తొలగించి ధైర్యం కల్పించాలని, ప్రతి కేసులో సకాలంలో న్యాయ, వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే బాధితులకు మానసిక బలం చేకూర్చే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. పోక్సో చట్టాలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. వేధింపులు, అత్యాచారాలు, నిరాదరణకు గురైన మహిళలు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యపరమైన సేవలు, సామాజిక భద్రత, మానసిక ధైర్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర పోలీస్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన అన్ని సేవలను సమన్వయంతో అందిస్తున్నామని చెప్పారు.లైంగిక వేధింపులకు గురైన వారు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. మహిళలు, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు కఠినంగా అమలులో ఉన్నాయని, లైంగిక వేధింపులు లేదా దాడులకు పాల్పడిన వారికి కఠినమైన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, లీగల్ అడ్వైజర్ శ్వేతతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## బక్రీద్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ సి.వి ఆనంద్ ఆదేశాలు



మెదక్ మే 13 (ఇంద్రప్రభ) మెదక్ జిల్లా, బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ సి.వి ఆనంద్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనరేట్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.గోవుల అక్రమ రవాణా, గోవధ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని డీజీపీ స్పష్టం చేశారు. పశువుల రవాణాకు సంబంధించి ఆరోగ్య ధృవీకరణ పత్రాలు, అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్ర సరిహద్దులు, చెక్‌పోస్టులు, ప్రధాన రహదారులు, పశువుల రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో 24 గంటల నిఘా కొనసాగించాలని సూచించారు. అలాగే గోవుల రవాణా పేరుతో కొందరు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు చేసినా ఉపేక్షించబోమన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖదేనని స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అలాంటి పోస్టులు పెట్టే వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. మసీదులు, ప్రార్థనా స్థలాలు, మార్కెట్లు, రద్దీ ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్.. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మసీదులు, ప్రధాన కూడళ్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. గోవుల అక్రమ రవాణాపై కఠిన నిఘా కొనసాగించాలని, చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని తెలిపారు.ప్రజలు పరస్పర సామరస్యంతో, సోదరభావంతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో డియస్పిలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, సీఐ లు సందీప్ రెడ్డి, జాన్ రెడ్డి,మహేష్, రేణుక, రాజశేఖర్ రెడ్డి, కృష్ణ మూర్తి, సైదా నాయక్, ఎసై గంగా రాజు, వెటర్నరీ డిపార్ట్మెంట్ అధికారులు, పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన సర్పంచ్



గంగాధర, మే 13 (ఇంద్ర ప్రభ ) : గంగాధర మండలంలోని ఆచంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గుర్రం సరోజన లబ్ధిదారుని ఇంటికి గ్రామ సర్పంచ్ ఆరే తేజశ్రీ రాజశేఖర్ ముగ్గు పోశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆరే తేజశ్రీ రాజశేఖర్ మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇంద్రమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఇంద్ర ప్రభ రాయికల్ మే13 రాయికల్ మండలం శ్రీరామ్ నగర్ గ్రామంలో 10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలకు రాయికల్ మండల ఉప్పుమడుగు కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో 38లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ రాజి రెడ్డి,సర్పంచ్ లు తాళ్లపల్లి రాధిక శ్రీరామ్,కొత్తకొండ రోజా నవీన్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు,కోలశ్రీనివాస్,సురేందర్ నాయక్,ఎంపీడీవో చిరంజీవి,ఎజూశీ సుష్మా,నవ సత్యనారాయణఉప సర్పంచ్ అల్లెపు గంగాధర్,మాజీ సర్పంచ్ లు రాజమౌళి, ముత్తన్న,మాజీ ఉప సర్పంచ్ లు శ్రీనివాస్,తిరుపతి రావు,ఖవ ప్రసాద్,గ్రామ ప్రజలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం



ఇంద్ర ప్రభ రాయికల్ మే13 రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన గర్భవతి భూక్యా గంగు భర్త లక్ష్మణ్ రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ వెళ్లిన తనకి రక్తం తక్కువగా ఉంది అని తెలిపిన వైద్యులు రెండు యూనిట్లు ఏ పాజిటివ్ బ్లడ్ అవసరం అని తెలిపారు వెంటనే భర్త లక్ష్మణ్ చింతలూరు గ్రామానికి చెందిన జటోవత్ బాపురావు ను సంప్రదించగా చెలిమెల మల్లేశం కి సమాచారం ఇవ్వడం తో తెలిసిన వెంటనే స్పందించి తన స్నేహితునితో కలిసి వెళ్ళి రక్త దానం చేసిన 108 సిబ్బంది ఈఎంటీ చెలిమెల మల్లేశం పైలట్ తిప్పని శేఖర్

# సంపాదకీయం

## జాతీయ రాజకీయాల్లో రైతు అజెండా

భారత దేశం ప్రాథమికంగా గ్రామీణ, వ్యవసాయ ఆధారిత దేశం. దేశంలో అత్యధిక ప్రజానీకం ఇప్పటికీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ఆధారపడి ఉన్నారు. దేశంలో ప్రజా ప్రతినిధులతో అత్యధికులు గ్రామీణ నేపథ్యం గలవారే. అయితే స్వాతంత్ర్యం సిద్ధించిన 75 ఏళ్లలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మన ప్రణాళిక వేత్తలకు ఏనాడూ ప్రాధాన్యత గల రంగంగా ఉండలేదు. అందుకు ప్రధాన కారణం ఇప్పటి వరకు దేశాన్ని ఏలుతున్న వారెవ్వరికీ జాతీయ రాజకీయాలను నిర్దేశిస్తున్న వారెవరికీ వ్యవసాయంపై, గ్రామీణ రంగంపై తగు అవగాహన లేకపోవడమే. ఇప్పటి వరకు గ్రామీణ నేపథ్యం గలవారెవ్వరూ ప్రధానమంత్రి కాలేరు. అటువంటి వారు కనీసం దేశాన్ని పరిపాలిస్తున్న రాజకీయ పార్టీలకు అధ్యక్షులు కూడా కాలేదు. అందుకే జాతీయ రాజకీయ అజెండాలో వ్యవసాయం లేదా రైతులు ఏనాడు కీలక భాగస్వామ్యం కాలేకపోతున్నారు.ఇప్పటి వరకు రైతులుగా చెప్పుకొనేవారు ఇద్దరే ప్రధాన మంత్రులు కాగలిగారు. వారిలో మొదటిగా చరణ్‌సింగ్ పార్లమెంట్ విశ్వాసం పొందలేక రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ తర్వాత హెచ్‌డి దేవగౌడ్ సంవత్సర కాలం కూడా పదవిలో ఉండలేకపోయారు. వారిద్దరూ అవినీతి ఆరోపణలతో లేదా మరో తప్పు చేసి పదవి కోల్పోలేదు. విధానాల పట్ల నిబద్ధతే వారిని పదవికి దూరం చేసింది. దేశానికి రైతేవెన్నెముక అనిఅందరూ చెబుతూ ఉంటారు. కానీ మన ప్రణాళికలు ఏవీ రైతుల సాధికారికతకు ప్రాధాన్యత ఇచ్చిన దాఖలాలు లేవు. అటువంటి పరిస్థితులలో కెసిఆర్ ప్రారంభించిన జాతీయ రాజకీయ పక్షం బిఆర్‌ఎస్ రైతు అజెండాగా జాతీయ రాజకీయాలలోకి రావడం హర్షణీయం. తాము కిసాన్ రాజ్యం తెస్తామని చెప్పడం ఆనందం కలిగిస్తుంది.బిఆర్‌ఎస్ ఎన్ని సీట్లు గెలుచుకుంటుందో, అధికారంలో ఏ మేరకు భాగస్వామి కాగలదో వేరే విషయం. వ్యవసాయరంగ అంశాలపై, రైతు సాధికారికతపై జాతీయ స్థాయిలో ఒక చర్చను ప్రారంభించడానికి, అన్ని రాజకీయ పార్టీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను విస్మరింపలేని పరిస్థితులు కల్పించడానికి దోహదపడగలదని ఆశిద్దాము. మొదటగా స్వాతంత్ర్యం రావడానికి ముందే కాంగ్రెస్ లో వ్యవసాయ విధానం అవసరం అంటూ కిసాన్ అజెండాను ఆచార్య ఎన్‌జి రంగా ప్రతిపాదించగారు. 1930 దశకంలో ఆయ న ఉంచిన అజెండాలో అంశాలే ఇప్పటికీ దేశంలోని రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కావడం గమనార్హం. అంటే సుమారు వందేళ్లుగా విధానపరంగా రైతుల సమస్యలపై ప్రభుత్వాల దృష్టిలో మౌలిక మార్పులు రాలేదని స్పష్టం అవుతుంది.స్వాతంత్ర్యం తర్వాత ఆచార్య రంగా ప్రతిపాదించిన అంశాలపై నెహ్రూ ప్రోత్సాహంతో కాంగ్రెస్ ఓ కమిటీని నియమించినా, ఆ కమిటీ సిఫార్సులను కాంగ్రెస్ ఆమోదించ లేదు. 'ఆచార్య రంగా పార్లమెంట్‌లో ఉన్నంత కాలం నేను రైతు సమస్యలను ఏ విధంగా నిర్లక్ష్యం చేయగలను?' అంటూ మాట వరసకు నెహ్రూ భయం నటించినా ఆయన విధానాలు ఎన్నడూ వ్యవసాయానికి అనుకూలం కాదు. ఆచార్య రంగా తర్వాత వ్యవసాయ విధానాలపై అలుపెరుగని పోరాటం చేసింది చరణ్ సింగ్. ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, తొలి ప్లానింగ్ కమిషన్ చైర్మన్ పిసి మహలనోబిస్‌ల ఆర్థిక విధానాలను తీవ్రంగా ప్రతిఘటిస్తూ, గాంధీ ఆలోచనలతో ప్రభావితమై స్వాతంత్ర్య భారతంలో ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాను రైతుల శ్రేయస్సు ప్రాతిపదికగా దేశం ముందుంచారు.వ్యవసాయాన్ని, గ్రామీణ రంగాన్ని నిర్లక్ష్యం కావించి, పరిశ్రమలు, వాణిజ్యాలకు నెహ్రూ ఇస్తున్న ప్రాధాన్యతతో కాంగ్రెస్‌లో ఉంటూనే తీవ్రంగా విభేదించారు. స్వాతంత్ర్య భారతదేశంలో మొదటగా వ్యవసాయ రంగానికి కీలక ప్రాధాన్యత ఇవ్వాలని వాదించారు. బలమైన వ్యవసాయ రంగం లేకుండా పారిశ్రామిక రంగం అభివృద్ధికి నోచుకోలేదని ఆయన స్పష్టం చేశారు. నెహ్రూ రెండో పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. పారిశ్రామికీకరణ ద్వారా వ్యవసాయ అభివృద్ధి సాధ్యం కాదని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగాలలో రైతుల పిల్లలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని 1939లోనే కాంగ్రెస్ పార్లమెంటరీ ప్యానల్ ముందు ప్రతిపాదన ఉంచారు.ప్రధాన మంత్రిగా ఆయన ఒక సభలో పరిశ్రమలే అభివృద్ధికి దారితీస్తే బీహార్ దేశంలో బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రం అయి ఉండవలసింది, కానీ వ్యవసాయ ప్రాతిపాదిక గల పంజాబ్ కాదని ఈ సందర్భంగా చెప్పారు. రైతుల అనుకూల విధానాలకు రాజకీయంగా త్యాగాలకు సహితం వెనుకాడలేదు. నెహ్రూ ప్రతిపాదించిన ఉమ్మడి, సహకార వ్యవసాయాన్ని ఆచార్య రంగా, చరణ్ సింగ్ వంటి వారు తీవ్రంగా ప్రతిఘటించారు.ఆ తర్వాత ఇందిరా గాంధీ హయాంలో తీసుకొచ్చిన హరిత విప్లవం సహితం రైతుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి, వ్యవసాయం గిట్టుబాటు ప్రవృతిగా మారడానికి దోహదపడ లేదు. కేవలం గ్రామాల నుండి సంపద పట్టణాలకు వలస వెళ్లేందుకే దారితీసింది.వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతుధర ఇస్తే రైతుల పరిస్థితులు మెరుగవుతాయని రాజకీయ నాయకులు వాదిస్తుంటారు. కానీ అటువంటి దాఖలాలు ఏవీ లేవు. మద్దతు ధరలు కేవలం సుమారు 25 పంటలకు మాత్రమే ఉన్నాయి. వాటిల్లో కూడా మూడు, నాలుగు పంటలను మాత్రమే మద్దతు ధర లభించని పక్షంలో ప్రభుత్వ ఏజెన్సీలు కొనుగోలుచేసి రైతులను ఆదుకోగల వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయి. ఆ వ్యవస్థలు సహితం ఆచరణలో రైతులుకు వ్యతిరేకంగా, దళారీలకు, వ్యాపారులకు అనుకూలంగా పని చేస్తూ, నిత్యం రైతులు నిలువు దోపిడీకి గురవడానికి దోహదం చేస్తున్నాయి. రైతు అనుకూల వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ ఏర్పాటు గురించి ప్రభుత్వాలు శ్రద్ధ చూపడం లేదు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఎగుమతి, దిగుమతి విధానాలు రైతు నడ్డి విరుస్తున్నాయి.రైతుల ఆదాయాలను 2022 నాటికి రెట్టింపు చేస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించిన గడువు పూర్తయింది. కానీ, ఈ దిశలో ఏ మేరకు సాధించారో మాత్రం చెప్పలేకపోతున్నారు. ద్రవ్యోల్బణంను పరిగణనలోకి తీసుకొంటే గత ఆరేళ్లలో రైతుల ఆదాయం ఇది వరకన్నా పడిపోయినదని స్పష్టం అవుతుంది. మరోవంక, వారి రుణ భారం కూడా పెరిగింది. పెరిగిన వ్యవసాయ ఉత్పత్తుల ధరల కన్నా, వ్యవసాయ ఉపకరణాలు, ఎరువులు, వ్యవసాయ ఖర్చులు దాదాపు రెట్టింపు అయ్యాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులతో అనుసంధానం చేయమని దేశంలోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు కోరుతున్నా ప్రభుత్వం పెదవి విప్పడం లేదు.1991లో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశంలో బిలియనీర్ల సంఖ్య పెంచడానికి, కొందరు పారిశ్రామిక వేత్తలు ప్రపంచంలోనే కుబేరులుగా మారడానికి దోహదపడిన, గ్రామీణ వ్యవసాయ రంగాలలో చెప్పుకోదగిన మార్పులకు దోహదపడలేదు. దేశ రక్షణ రీత్యా కీలకమైన రక్షణ రంగంలో కూడా 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తున్న ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్‌లోకి మాత్రం అనుమతి ఇవ్వడం లేదు. పొగాకు, పత్తి, మిరప, పసుపు వంటి వాణిజ్య పరమైన పంటల మార్కెట్‌లోకి విదేశీ వ్యాపారులను అనుమతిస్తే పోటీ పెరిగి రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది.అయితే స్వదేశీ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారుల వత్తిడులకు లొంగి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదు. ఉల్లి పాయలు నిత్యావసర ఆహార వస్తువులు కావు. పది రూపాయల ధర పెరిగి, రైతులకు కొంచెం ఎక్కువ ఆదాయం వస్తుంది అంటే, వెంటనే ప్రభుత్వం ఖంగారు పడిపోతుంది. విదేశాలకు ఎగుమతులు ఆపివేస్తుంది. ఉల్లిపాయలను దిగుమతి చేసుకుంటుంది. పర్యవసానంగా రైతులకు వచ్చే ఆదాయంకు గండి పడుతుంది. పత్తి, మిరప, పొగాకు వంటి పంటల విషయంలో సహితం రైతులకు అటువంటి దుర్భర అనుభవాలే ఎదురవుతున్నాయి. వ్యవసాయ రంగంలో మూడు దశాబ్దాల తర్వాత సంస్కరణలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం సాహసించి, కొత్త వ్యవసాయ చట్టాలు తీసుకు వస్తున్నారంటే అందరు స్వాగతించారు. అయితే చట్టాలలో కీలక అంశాలలో రైతుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. మెగా వ్యాపారుల ప్రయోజనాలకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారనే భయాలు వెల్లడయ్యాయి.

అటువంటి భయాలను నివృతి చేసే ప్రయత్నాలు జరగలేదు.అదే సమయంలో మినుములు ధరల కట్టడి పేరుతో విదేశాల నుండి దిగుమతులకు అనుమతి ఇవ్వడంలో రైతుల భయాలు మరింతగా పెరిగాయి. రైతులకు మంచి ధర వచ్చే సమయంలో ప్రభుత్వం ఎగుమతులు చేసే పారిశ్రామిక వేత్తల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రభుత్వంలో రైతుల సమస్యలు అర్థం చేసుకునే వారు లేరని విషయం స్పష్టమైంది. రైతులకు గిట్టుబాటు ధర లభించడం ద్వారా మాత్రమే వ్యవసాయంకు ప్రోత్సాహం లభించగలదు. అయితే ప్రభుత్వ విధానాలు అన్ని పట్టణాలలో గల ప్రజలకు కారుచవుకగా నిత్యావసర ఆహార వస్తువులు అందుబాటులో ఉంచడానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రపంచంలో ఆహార వస్తువుల విషయంలో భారత దేశంలో వినియోగదారులకు సుమారు 800 శాతం సబ్సిడీ లభిస్తుంది. ఈ సబ్సిడీని ప్రభుత్వాలు ఇవ్వడం లేదు. తమ ఉత్పత్తులను కారుచవుకగా అమ్ముకొవడం ద్వారా రైతులు ఇస్తున్నారు. ప్రపంచంలో మరెక్కడా ఇంతటి దారుణమైన దోపిడీకి రైతులు గురికావడం లేదు. ఇటువంటి నిలువు దోపిడీ నుండి రైతులకు రక్షణ కల్పించాలి. అప్పుడు మాత్రమే దేశం సుభిక్షం కాగలదు. అందుకనే రైతు అజెండాగా జాతీయ రాజకీయాలలో ఓ మలుపుకు బిఆర్‌ఎస్ దోహదపడితే విప్లవాత్మక మార్పులకు దారి తీయగలదు.

# మెడ పై నల్లటి గీతలు ఆరోగ్యం డేంజర్ లో పడ్డట్టే...

చాలామందికి శరీరంపై కొన్ని ప్రదేశాలలో నల్లటి వలయాలు ఏర్పడుతూ ఉంటాయి. అదేవిధంగా కళ్ళకింద కనిపించే నల్లటి గీతల గురించి మనం ఎప్పుడు వింటూనే ఉంటాం. ఇవి ఒత్తిడి, నిద్ర లేకపోవడం మూలంగా వస్తూ ఉంటాయి. అయితే మెడ పై కనిపించే నల్లటి గీతలు గురించి ఎప్పుడైనా తెలుసుకున్నారా.? ఈ వలయాలు మురికి పేరుకుపోవడం వలన వస్తాయని అందరూ అనుకుంటూ ఉంటారు. అయితే దీనికి అంతర్గత ఇబ్బందుల వలన ఎలా జరుగుతుందని ఎవరికి తెలియదు.. ఈ సమస్యని మీరు కూడా ఎదుర్కొంటే కనుక అది మీ ఆరోగ్యాన్ని డేంజర్ లో పడేసినట్లే అని తెలుసుకోవడం మంచిది. అయితే దీని గురించి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మెడపై కనిపించే నల్లటి వలయాల గురించి అప్రమత్తంగా ఉండడం చాలా ముఖ్యం. అవి మీకు ఏదైనా ఇబ్బంది తెచ్చి పెట్టవచ్చు అని ఆరోగ్య నిపుణులు తెలియజేస్తున్నారు. ఇవి ప్రీ డయాబెటిస్ గుణాలు, అంటే మీ శరీరం ప్రస్తుతం షుగర్ వ్యాధికి సంకేతాలను తెలుపుతున్నట్లు దీనిని ఎలా తగ్గించుకోవాలో ఎప్పుడు చూద్దాం. అయితే నిత్యం తీసుకునే ఆహారంలో కొన్ని మార్పులను చేసుకోవాలి. ఎనిమిది గంటలు ప్రశాంతమైన నిద్ర కావాలి. ఒత్తిడి తగ్గించుకోవాలి. బీడీలు, సిగరెట్లు, మద్యం లాంటివాటికి దూరంగా ఉండాలి. లేకపోతే ఇవి ఊపిరితిత్తులకి చెడుని కలిగిస్తాయి. అదేవిధంగా వీటివలన మెడ పై నల్లటి గీతలు వస్తూ ఉంటాయి. లైఫ్ స్టైల్ లో మార్పుల గుండా ప్రీ షుగర్ వ్యాధి లక్షణాలను నివారించుకోవచ్చు. స్కిన్ పై గోధుమ, పసుపు లేదా ఎరుపు రంగు మచ్చలు కనిపించడం మొదలైతే వెంటనే వైద్యున్ని సంప్రదించాలి. తర్వాత కొన్ని పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. అదేవిధంగా భుజాలపై నడుముపై వెల్వెట్ చర్మం కనిపిస్తే జాగ్రత్తగా ఉండడం ముఖ్యం. ఎందుకలాగా ఇది ప్రీ మధుమేహం లక్షణాలలో యాడ్ చేయబడిన ఇన్సులిన్ అధికమయ్యే సంకేతం అని వైద్య నిపుణులు జాగ్రత్తగా ఉండాలి అని తెలియజేస్తున్నారు..

# శరీరంలోని ఈ భాగాల్లో వాపు ఉంటే అస్సలు నిర్లక్ష్యం చేయకండి..

శరీరంలో ఎక్కడ వాపు ఉన్న దానిని తేలికగా తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో వాపు అనేక వ్యాధులకు సంకేతం కావొచ్చని పేర్కొంటున్నారు.కొన్నిసార్లు వ్యక్తులు శరీరంలోని వాపు, మంటను తేలికగా తీసుకుంటారు. ఇది అలాంటి వారికి ప్రమాదంగా మారుతుంది. చేతులు, కాళ్ళలో వాపు, కళ్ళు వాపు, ముఖం వాపు తీవ్రమైన వ్యాధుల లక్షణాలు. అటువంటి పరిస్థితిలో, మీకు అలాంటి సమస్య ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు.వాస్తవానికి శరీరంలో వాపుకు అనేక కారణాలు ఉండవచ్చు. ఎముకలు, లేదా కండరాలలో నిరంతర నొప్పి, లేదా శరీరంలో ఏదైనా తీవ్రమైన వ్యాధి ఉంటే వాపు కనిపిస్తుంది. ఇంకా శరీరంలో వాపు రావడానికి ప్రధాన కారణాలలో ఒకటి రక్తం లేకపోవడం. చాలా సందర్భాలలో, శరీరంలో రక్తం లేకపోవడం వల్ల, అనేక భాగాలు వాపునకు గురవుతాయి. రక్తం లేకపోవడం వల్ల కళ్ళు, పాదాలలో కూడా వాపు కనిపిస్తుంది. శరీరంలో వాపు తీవ్రమైన వ్యాధులకు దారితీస్తుంది. కిడ్నీ సమస్యలు, థైరాయిడ్ వల్ల వాపు, ఒక్కోసారి థైరాయిడ్ అకస్మాత్తుగా తగ్గిపోవడం వల్ల శరీరంలో వాపు వస్తుంది. థైరాయిడ్ తక్కువగా ఉండటం కూడా వాపుకు ప్రధాన కారణం కావచ్చు. బలహీనమైన గుండె కారణంగా కొన్నిసార్లు వాపు కూడా వస్తుంది. కాలేయంలో ఎలాంటి సమస్య వచ్చినా శరీరంలో వాపు కనిపిస్తుంది. అటువంటి పరిస్థితిలో వాపును అస్సలు విస్మరించవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీ శరీరంలో ఎప్పుడైనా వాపు కనిపిస్తే.. కొన్ని ఇంటి నివారణ చిట్కాలు కూడా అవలంభించవచ్చు. అలాగని చెప్పులు లేకుండా నడవకూడదు. పడుకునే ముందు మీ పాదాలకు ఆవాల నూనె రాసి మసాజ్ చేసుకోని నిద్రపోండి. దీనివల్ల మంచి ఫలితం ఉంటుంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే శరీరంలో వాపు కనిపిస్తే.. అస్సలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మరువద్దు. తప్పనిసరిగా డాక్టర్ సలహాలు, సూచనలు పాటించాలి.

# వెల్లుల్లి నీరు ఆరోగ్యానికి ఎంత మంచిదంటే?


వెల్లుల్లిలోని ఔషధ గుణాలు ఇది అనేక వ్యాధుల నుంచి రక్షించి ఆరోగ్యంగా ఉంచడంలో చాలా బాగా సహాయపడతాయి. అయితే, వెల్లుల్లి నీటిని రెగ్యులర్‌గా తాగితే చాలా ఆరోగ్యంగా ఉండొచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. మనం ప్రతిరోజూ ఒక గ్లాసు వెల్లుల్లి నీటిని తాగడం వల్ల అనేక సమస్యలు దూరమవుతాయని.. ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలు చేకూరుతాయని చెబుతున్నారు.ఈ వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి అనేక వ్యాధులను దూరం చేస్తాయి. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ బి1, విటమిన్ సి, విటమిన్ బి6 వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇంకా ఆరోగ్యానికి మేలు చేసే మాంగనీస్, కాల్షియం, ఐరన్ కూడా ఉన్నాయి.

# క్యాన్సర్ పేషెంట్ల మానసిక వేదన ఎలా ఉంటుందో తెలుసా?



ఇంతకుముందు క్యాన్సర్ అంటే భయపడేవారు కాదు కానీ ఇప్పుడు క్యాన్సర్ అనే పదం సర్వసాధారణం. పిల్లల నుంచి పెద్దల వరకు ఏదో ఒక రకంగా క్యాన్సర్ బారిన పడుతున్నారు. వైద్య ప్రపంచంలో కూడా దీనికి చికిత్స అందుతోంది. ఏది ఏమైనప్పటికీ, క్యాన్సర్ రోగులకు జీవితం నరకమేనన్నది నిజం. కేన్సర్ రోగులను ఆదుకునే సంరక్షకుల జీవితాలు ఇక సుఖంగా లేవని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంరక్షకుల మానసిక ఆరోగ్యంపై క్యాన్సర్ తీవ్రమైన ప్రభావాలను చూపుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. క్యాన్సర్ రోగుల సంరక్షకుల మానసిక క్షోభ తరచుగా నిర్లక్ష్యం చేయబడుతుందని అధ్యయనం కనుగొంది. కాబట్టి సంరక్షకుల గురించి అధ్యయనం ఏమి చెబుతుంది? సంరక్షకుని మానసిక ఆరోగ్యం క్యాన్సర్ రోగిపై ఎలాంటి ప్రభావం చూపుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇదిగో. క్యాన్సర్ రోగుల సంరక్షకుల జీవన నాణ్యతను తెలుసుకోవడానికి పాట్నాలోని ఘా××మీా లోని రేడియేషన్ ఆంకాలజీ విభాగం 2021లో ఒక అధ్యయనం నిర్వహించింది.దీని కోసం దేశంలోని మొత్తం 350 మంది క్యాన్సర్ సంరక్షకులను సంప్రదించారు. వీరిలో 264 మంది సంరక్షకులు తుది విశ్లేషణకు అర్హులు. ఎంపిక చేసిన 264 మంది సంరక్షకులకు మొత్తం 31 ప్రశ్నలు అడిగారు. ఈ ప్రశ్నలలో ఏడు సంరక్షకులపై భారం గురించి, 13 రోజువారీ దినచర్య సమస్యల గురించి, 8 మొత్తం పరిస్థితికి సానుకూలంగా ఎలా స్వీకరించాలనే దాని గురించి మరియు సంరక్షకుల ఆర్థిక సమస్యల గురించి 3 ప్రశ్నలు అడిగారు. ఇందులోని సర్వే క్యాన్సర్‌కు సంబంధించిన అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమైంది.ఈ విధంగా, నిర్వహించిన ఒక సర్వేలో, 54 శాతం మంది సంరక్షకులు క్యాన్సర్ రోగిని భారంగా భావించారు. భారం గురించి అడిగినప్పుడు 54 శాతం మంది ఈ విధంగా సమాధానమిచ్చారు. అలాగే, ఆర్థిక సమస్యల గురించి అడిగినప్పుడు, 55 శాతం మంది తమ ఆర్థిక పరిస్థితి కారణంగా క్యాన్సర్ రోగుల సంరక్షకులుగా పనిచేస్తున్నారని చెప్పారు.కేన్సర్ పేషెంట్ల సంరక్షణకు మంచి జీతం లభిస్తుందనే కారణంతో జనాలు ఈ పనికి వెళ్తున్నారని సర్వేలో తేలింది.

# విడాకులకు కారణాలేమిటి



వివాహ సమయంలో అలంకరించిన పెళ్లి పందిరికి కట్టిన మామిడికాయ తోరణాల పచ్చదనంపలుచబడి ముందే నవ దంపతులు విడిపోవడానికి సిద్ధం అవుతున్నారు. సనాతన ధర్మం సూచించిన వివాహ బంధానికి నిర్వచనాలు వాయు వేగంగా మారుతున్నాయి. ఇద్దరు వ్యక్తుల మధ్య సామాజిక ఒప్పందంగా వివాహ బంధాన్ని పరిగణించడం జరుగుతోంది. తాళిని ఎగతాళి చేస్తూ విడాకులకు దారులు తెరుస్తున్నారు. విడాకులను సంక్లిష్ట సమస్యగా చూడకుండా, ఇద్దరి మధ్య నెలకొన్న సమస్యకు ఓ మంచి పరిష్కారంగా తీసుకోవడం జరుగుతున్నది. విడాకులు తీసుకొని పునర్‌వివాహం లేదా సింగిల్ పేరెంట్‌గా జీవించడం సర్వసాధారణం, ఫ్యాషన్ అవుతోంది.

విడాకులు ఓ ప్రపంచ సమస్య

ప్రపంచవ్యాప్తంగా మానవ సమాజంలో విడాకులు ఒక ప్రధాన సమస్యగా నిలుస్తున్నాయి. విశ్వవ్యాప్తంగా విడాకుల రేటు 1.80 (ప్రతి వెయ్యి మందిలో) ఉండగా, భారతంలో 1.0 ఉందని గమనించారు. మాల్దీవులు, బెలారస్, యూఎస్ఏ దేశాల్లో విడాకులు అధిక శాతం జరుగుతున్నాయి. తక్కువ విడాకులు నమోదు చేసుకున్న దేశాల జాబితాలో ఇండియా, మొజాంబిక్, కెన్యా, జింబాబ్వే, వియత్నాం, సౌత్ ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. ప్రతి వెయ్యి మందిలో 30 మంది భారతీయులు, 400 మంది అమెరికన్లు విడాకులు పొందుతున్నారు.

భారత్‌లో విడాకుల పర్వాలు

దినదినం దేశవ్యాప్తంగా విడాకుల రేటు క్రమంగా పెరుగుతోంది. విడాకులు అనేది ఒక వ్యక్తిగత సమస్యే అయినప్పటికీ దాని ప్రభావం సమాజ, కుటుంబ వ్యవస్థలపై అధికంగా పడుతున్నది. ప్రతి వెయ్యి మందిలో విడాకులు పొందిన వారి సంఖ్యను విడాకుల రేటుగా భావిస్తాం. గత రెండు దశాబ్దాల్లో విడాకుల రేటు రెట్టింపు కావడం సోచనీయం. ఢిల్లీ, ముంబాయి, బెంగుళూరు, కోల్‌కతా, లక్నో లాంటి మహానగరాల్లో దాదాపు వెయ్యి మందిలో 30 వరకు విడాకులు నమోదు అవుతున్నాయి. యూపీ, బీహార్, హర్యానా, రాజస్థాన్ లాంటి ఉత్తర భారత రాష్ట్రాల్లో విడాకుల రేటు తక్కువగా కనిపిస్తున్నది. ఈశాన్య రాష్ట్రాలతో పాటు మహానగరాల్లో నివసించే దంపతుల్లో విడాకులు అధికంగా కనిపిస్తున్నాయి. చిన్న నగరాల్లో కూడా విడాకుల కేసులు అధికంగా కనిపించడం విచారకరం. 2021 - 22 ఏడాదిలో అత్యధికంగా మహారాష్ట్రలో 18.7 శాతం, ఎంపీలో 17.8 శాతం, కర్నాటకలో 11.7 శాతం, యూపీలో 8.8 శాతం, పశ్చిమ బెంగాల్‌లో 8.2 శాతం, ఢిల్లీలో 7.7 శాతం, తమిళనాడులో 7.1 శాతం, తెలంగాణలో 6.7 శాతం విడాకులు నమోదు అయ్యాయి. విడాకులు పొందిన దంపతుల్లో 25 నుంచి 34 ఏండ్ల వయస్సు ఉన్న వారే అధికంగా (దాదాపు 35 శాతం) కనిపిస్తున్నారు. 18 - 24 ఏండ్ల లోపు దంపతులు 28 శాతం, 35 - 44 ఏండ్ల లోపు ఉన్న వారిలో 16 శాతం, 45 - 54 ఏండ్ల లోపు వారిలో 10 శాతం, 55 - 64 ఏండ్ల వారు 7 శాతం, 65 ఏండ్లు దాటిన వారు 5 శాతం విడాకులు పొందుతున్నారు. విడాకులు కోరుకున్న వారిలో పురుషులు 56.2 శాతం, మహిళలు 43.8 శాతం ఉంటున్నారు. భారతంలో విడాకులు పొందడానికి సాధారణంగా కనీసం 6 మాసాల నుంచి 20 ఏండ్లు, అమెరికాలో 2 ఏండ్లు, ఐరోపాలో 6 ఏండ్ల సమయం పడుతుంది.

భిన్నత్వంలో ఏకత్వానికి చిరునామా భవ్య భారతం. సువిశాల భారతంలో దాదాపు 09 ప్రధాన మతాలు, దాదాపు 3,000లకు పైగా కులాలు, 25,000న వరకు ఉప కులాలు, ఐదు ప్రధాన జాతులు ఉన్నాయి. దేశ ప్రజల సంస్కృతులు, వారసత్వ సంపదలు, పండుగలు, ఆచార వ్యవహారాలు విభిన్నంగా ఉంటాయి. విడాకులకు కారణాలుగా ఇరువురికి మధ్య సమాచార లోపం, ఆర్థిక చిక్కులు, వివాహేతర సంబంధాలు, ప్రేమ కొరవడడం, పాశ్చాత్య సంస్కృతి, లైంగిక సామర్థ్యం లోపించడం, భావోద్వేగ (అహం) సమస్యలు, అపనమ్మకాలు, విలువల్లో వ్యత్యాసం, నిరుత్సాహం, అభద్రత, వరకట్న వేధింపులు, స్వతంత్రతను కోరుకోవడం, అసంబద్ధ పని సంస్కృతి, మద్యం/పొగాకు దురలవాట్లు, మానసిక నిరాశ/ఒత్తిడి/చెడు, కుల మతాంతర పెళ్లిళ్లు లాంటివి ప్రధానంగా గమనించబడ్డాయి. పురుషాధిక్య భారత సమాజంలో విద్యాధిక మహిళలు మంచి ఉద్యోగాలు చేస్తూ స్వతంత్ర భావాలతో పాటు జీవనశైలిని సహితం కోరుకుంటున్నారు. వర్కింగ్ ఉమెన్‌గా తన కాళ్ల పైన తాను నిలబడడంతో కుటుంబ సభ్యుల, భర్తల మాటలను వినకుండా విభేధాల అగాధాలను పెంచుకుంటూ తాళి తెగేదాకా లాగుతున్నారని తేలింది. ఉన్నత విద్యార్హతలు పెరిగిన కొలది విడాకుల రేటు కూడా పెరుగుతున్నది.

విడాకులు ఇకపై వైఫల్యం కాదని, సిగ్గు మాలిన చర్య కానే కాదని నేటి సమాజం భావిస్తున్నది. విడాకులు పొందిన మహిళలు కూడా తమ జీవితాలను తిరిగి కొత్తగా ప్రారంభించడం, స్వతంత్రంగా సమాజం ఎదురుగా నిలబడి గౌరవం పొందడం చూస్తున్నాం. నాటి వివాహ వ్యవస్థల విలువలు మారుతున్నాయి, ప్రేమలు పలుచబడుతున్నాయి, సర్ధుకు పోవడం మరిచి పోతున్నారు. సంసార నౌక సజావుగా ముందుకు సాగడానికి సర్దుకు పోవడమనే కందెన ఉపయోగపడాలి. ఆలుమగలు ఆకర్షణీయ వేతనాలను కలిగి ఉండడంతో విడాకుల రేటు పెరుగుతోందని, ఇలా బలహీన సంబంధాలు కలిగిన దంపతులు కలిసి ఉండడం కన్న విడిపోవడమే ఉత్తమమని, విడాకులు తీసుకొని స్వతంత్రంగా నివసిస్తున్నారని వాదించే వారు కూడా ఉన్నారు. నిత్య గొడవలతో కలిసి ఉండడం కన్న విడాకులు పొంది స్వతంత్రంగా, ప్రశాంతంగా బతకడం ఉత్తమమని నేటి డిజిటల్ సమాజం కోరుకుంటున్నది. పురుషాధిక్య సమాజంలో ఉద్యోగ మహిళలు గృహ హింస, అణచివేత, బానిస బతుకు లాంటి సంకెళ్ళను ఛేదించుకొని నేటి వనితలు విడాకులను ఆశ్రయించడం కూడా సముచితంగానే కనిపిస్తున్నది. విడాకులు పొందిన మహిళలను చిన్న చూపు చూసే నాటి సమాజం నుంచి నేడు విడాకులు పొందిన మహిళలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో జీవనాలను గడపడం సమాజం చేత అంగీకరించబడుతున్నది.

ఆలుమగల మధ్య ప్రేమ, నమ్మకం, సర్ధుకుపోవడం, భద్రత, సంభోగ సుఖం, పరిమిత స్వేచ్ఛ కలిగి ఉండడం, దినసరి సమస్యలను తెలివిగా పరిష్కరించుకోవడం, పరస్పర గౌరవం, కుటుంబ విలువలకు పట్టం కట్టడం, ఇష్టంగా కష్ట పడుతూ కుటుంబాన్ని పోషించడం/పెంచడం, తాళి ఒక దారం/తాడు కాదని, అది విడదీయరాని రెండు మనసుల కలయిక అని తెలుసుకొని, తాళిని ఎగతాళి చేయకుండా సంసారాన్ని సంతోషాల కోవెలగా మార్చుకుందాం. విడాకుల భావనలకు విడాకులు ఇచ్చేద్దాం.

## ఆ మూడు రోగాలు.. ప్రాణాలు తీసేస్తున్నాయి

అలవాట్లు మనిషిని పట్టిస్తాయి. అంతే కాదు బంధిస్తాయి. బానిసను కూడా చేస్తాయి. అవి చెడు వ్యసనాలు కావొచ్చు. ఆహారపు అలవాట్లు కూడా కావొచ్చు. కరోనా తర్వాత మానవ జీవితంలో పెను మార్పులు సంభవించాయి.అవి జీవన విధానంలో కావొచ్చు, ఆహారపు అలవాట్లలో కావొచ్చు. సరైన ఆహారాలు తీసుకోకుంటే మనిషి అనారోగ్యానికి గురవుతారని మనందరికీ తెలిసినా ఎందుకో వాటిపై అశ్రద్ధ వహిస్తూ వస్తాం. ప్రపంచ వ్యాప్తంగా ఆహారపు అలవాట్లు, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి అని మీకు తెలుసా.. తెలియాలంటే దీనిని చదివేయండి. స్టే హెల్తీ, ఈట్ హెల్తీ మూవ్ అనే సంస్థ ఈ అంశాలపై ఓ సర్వే నిర్వహించింది. ఇందులో మనుషుల మరణానికి గల కారణాలను వివరించింది.అత్యధికంగా ప్రాణాలు కోల్పోతున్న వారిలో హైపర్ టెన్షన్ బాధితులు ఎక్కువగా ఉన్నారని తెలిపింది. దాదాపు దీనివల్ల 40శాతం మంది తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారంట. మరోవైపు ఒబిసిటీ వల్ల 20శాతం మంది చనిపోతే.. డయాబిటిస్ వల్ల 15 శాతం మంది మృత్యువాత పడుతున్నారు.మరోవైపు సిగిరెట్ తాగకండి జీవితంలోరన్ అవుట్ కావొద్దని సినిమా కి ముందు రాహుల్ ద్రావిడ్ ప్రకటన పదే పదే చూపిస్తున్నా దానిని బేఖతారు చేస్తూ కొంతమంది ధూమపానం చేస్తూనే ఉన్నారు. దీని వల్ల 15శాతం మంది రన్ అవుట్ అంటే చనిపోతున్నారు. ఎటువంటి రిస్క్ ఫ్యాక్టర్ తెలియకుండా చనిపోయే వర్గం కూడా ఉన్నారు. ఇందులో కూడా హైపర్ టెన్షన్ వల్ల 53శాతం కాగా ఒబిసిటీ 37శాతం, డయాబిటిస్ 9శాతం, గుండెనొప్పుల వల్ల 26శాతం మంది మృత్యువాత పడుతున్నారని తెలిపింది. మరోవైపు క్యాన్సర్ వల్ల 22శాతం మంది మరణిస్తే రిస్క్ ఫ్యాక్టర్ క్యాన్సర్ చావుకు 100 శాతం కారణం అవుతోంది. అదే సందర్భంలో గుండెపోటు వల్ల ఆరుశాతం మంది మరణిస్తే ఇది కూడా హైపర్ టెన్షన్ వల్లనే వస్తోందని తెలిపింది.

## ఈ పండ్లు తింటే కంటిచూపు రెట్టింపు అవుతుంది

ఈ పండ్లు తింటే కంటిచూపు రెట్టింపు అవుతుంది?కంటి ఆరోగ్యానికి మంచి చేసే పండ్లలో సిట్రస్ పండ్లు బాగా ఉపయోగపడతాయి. నిమ్మ, నారింజ, బత్తాయి, ద్రాక్షపండ్లు వంటి పుల్లని పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.ఇది కంటిలోని రక్తనాళాల ఆరోగ్యాన్ని బాగా బలపరుస్తుంది.ఇది వయస్సు-సంబంధిత దృష్టి లోపాలను ఈజీగా నివారిస్తుంది. అలాగే కంటిశుక్లాలకు కూడా సహాయపడుతుంది.ఇంకా ఆప్రికాట్లలో విటమిన్ ఎ, సి, ఇ సహా కెరోటినాయిడ్స్ చాలా పుష్కలంగా ఉంటాయి. వీటిలో బీటా కెరోటిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రాత్రి దృష్టిని మెరుగుపరచడం ఇంకా చీకట్లో దృశ్యాలను చూడగల కళ్ళ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.కంటి రెటీనాను దెబ్బతీసే నీలం, అతినీలలోహిత కిరణాల నుంచి రక్షించడంలో ఆప్రికాట్లలోని పోషకాలు చాలా బాగా సహాయపడతాయి.బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్, క్రాన్‌బెర్రీస్ ఇంకా బ్లాక్‌బెర్రీస్ మొదలైన బెర్రీ పండ్లు కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా గొప్ప పండ్లు. బెర్రీలలోని యాంటీఆక్సిడెంట్లు లో బీపీ, కళ్లు పొడిబారడం, దృష్టి లోపాలు ఇంకా మచ్చల క్షీణతను నివారించడంలో సహాయపడతాయి.అరటిపండ్లు కూడా కంటి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. అరటి పండులో పొటాషియం అనే పోషకం చాలా సమృద్ధిగా లభిస్తుంది. ఇది కంటి ఆరోగ్యానికి బాగా మేలు చేస్తుంది. తరచూ పొడి బారిన కళ్ళకు ఈ మూలకం చాలా అవసరం. మంచి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం రోజూవారీ ఆహారంలో ఖచ్చితంగా అరటిపండును తీసుకోవాలి.ఇంకా అలాగే బొప్పాయి కూడా కంటికి మేలు చేస్తుంది. ఇందులో లుటీన్ ఇంకా జియాక్సంతిన్ అనే యాంటీఆక్సిడెంట్ వంటి కీలక పోషకాలు లభిస్తాయి.. పైగా ఇవి సహజమైన సన్‌బ్లాక్‌గా పనిచేస్తాయి. ఇది రెటీనాలోకి వచ్చే అదనపు కాంతిని గ్రహించడంలో చాలా బాగా సహాయపడుతుంది. బ్లూ లైట్ నుండి కంటిని రక్షించడంలో కూడా ఇవి చాలా బాగా సహాయపడతాయి.కాబట్టి ఖచ్చితంగా ఈ పండ్లు తినండి. మీ కంటి ఆరోగ్యాన్ని మరింతగా మెరుగుపరచుకోండి.

## స్నానానికి వేడి నీరు మంచిదేనా

ఎండా కాలం, వర్షా కాలంలో ఎలా ఉన్నా కానీ.. శీతా కాలంలో మాత్రం చాలా జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా చర్మం పరంగా, ఆరోగ్యం పరంగా ఖచ్చితంగా తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.లేదంటే చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది.ఇక సాధారణంగా కొంత మంది చన్నీటితో స్నానం చేస్తారు. మరి కొంత మంది అయితే వేడి నీటితో చేస్తారు. ఎందుకంటే స్నానం చేస్తే మంచి రిలాక్సేషన్ దొరకుతుంది. చిరాకు పోయి.. మనసుకి చాలా హాయిగా ఉంటుంది. అయితే చన్నీటి స్నానం మంచిదా? వేడి నీటి స్నానం చేయడం మంచిదా? అనే డౌట్ చాలా మందిలో కూడా ఉంటుంది. మరి ఏ నీటి స్నానం వల్ల లాభాలు ఉన్నాయి? ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఇక శీతా కాలంలో చన్నీటితో స్నానం చేయడం వల్ల బాడీలో వాతవ అనేది బాగా పెరుగుతుంది. దీని వల్ల నొప్పులు, కండరాల నొప్పులు, చర్మం పొడి బారడం ఇంకా బలహీనమైన జీవక్రియ వంటి సమస్యలు ఎక్కువగా ఎదురవుతాయి. ఇంకా అంతే కాకుండా శరీరం నొప్పులు తీరవు. కానీ ఒకవేళ క్రమం తప్పకుండా చన్నీటితో స్నానం చేసే వారైతే మాత్రం.. శీతా కాలంలో కూడా చన్నీటి స్నానం చేయడం చాలా మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది మన శరీరంలో ఎలాంటి భంగం కలిగించదు. ఇంకా అంతే కాకుండా చన్నీటి స్నానం చేయడం వల్ల బ్లడ్ సర్క్యులేషన్ పెరుగుతంది. తెల్ల రక్తకణాలు అధిక శాతం ఇంకా జీవ క్రియ రేటు ఎక్కువగా ఉంటాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి.

వింటర్ సీజన్ లో వేడి నీటితో స్నానం చెయ్యడం శరీర వాతాన్ని తగ్గిస్తుంది. ఇంకా అలాగే కండరాల నొప్పులు, ఒత్తిడి తగ్గుతుంది. మనసుకు, శరీరానికి చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఇంకా అంతే కాకుండా వేడి నీళ్లు చేసేటప్పుడు వచ్చే పొగను పీల్చడం ద్వారా జలుబు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. ఇంకా చలి తీవ్రతను కూడా తగ్గిస్తుంది.చలికాలంలో చన్నీటి స్నానం చేయడం వల్ల వాతాన్ని పెంచడమే కాకుండా చలి కూడా పెరుగుతుంది. కాబట్టి శరీరం వేడిని కాపాడుకోవడానికి ఖచ్చితంగా చాలా కష్ట పడాలి. చలి కాలంలో బాహ్య ప్రపంచం అనేది చల్లగా ఉంటుంది. అప్పుడు శరీరం అంతర్గత వాతావరణాన్ని వెచ్చగా ఉంచడానికి ప్రయత్నిస్తుంది. కాబట్టి మీరు శీతాకాలంలో వేడి నీటితో స్నానం చేయడం వల్ల ఖచ్చితంగా మంచి ప్రయోజనాలు ఉంటాయి. వేడి నీటి స్నానంతో చలి కారణంగా వణుకు తగ్గడమే కాకుండా ఒత్తిడి, కండరాల నొప్పులు ఇంకా సీజనల్ గా వచ్చే వ్యాధులనూ దూరం చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

## ఇంగువతో కూడా బరువు తగ్గొచ్చు..

ప్రస్తుతం చాలా మంది అధిక బరువుతో ఇబ్బంది పడుతున్నవారే ఉన్నారు. బిజీ లైఫ్ కారణంగా సరైన సమయానికి తినక పోవడం, గంటలకు గంటలు ఒకే చోట కూర్చోవడం, జంక్ ఫుడ్ తినడం, వ్యాయామం చేయకపోవడం వంటి కారణాల వల్ల ఈజీగా వెయిట్ పెరిగి పోతున్నారు.బరువు పెరగడం వల్ల శరీరంపై చాలా నష్టాలు పడే అవకాశాలు ఉన్నాయి. డయాబెటీస్, రక్త పోటు, జీర్ణ సమస్యలు, గుండె పోటు వంటి పలు సమస్యలు ఎదురవుతాయి. బరువు తగ్గాలి అంటే శరీరంలో పేరుకు పోయిన కొవ్వును కరిగించాలి. వెయిట్ లాస్ కోసం మందులు కాకుండా.. వ్యాయామం, సరైన ఆహారం తీసుకుంటే ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్ట వచ్చు. తినే ఆహారమే శరీర బరువును నియంత్రణలో ఉంచుతుంది. బరువు తగ్గటానికి చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అలాంటి వారు ఇంట్లో ఉండే ఇంగును మర్చి పోతారు. బరువును తగ్గించడంలో ఇంగువ చాలా బాగా ఉపయోగ పడుతుంది. ఇంగువ నీళ్లను తాగడం వల్ల త్వరగా బరువు తగ్గొచ్చు. బరువు తగ్గాలి అనేకునే వారు ఇంగువ నీళ్లను తాగడం అలవాటు చేసుకోవాలి. ఇంగువ అనేది ఇప్పుడు అందరి ఇళ్లలో కూడా ఉంటుంది. మరి ఇంగువతో శరీర బరువును ఎలా తగ్గించు కోవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం. ఇంగువను ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటిలో కలుపుకుని తాగితే.. బరువును తగ్గించుకోవచ్చు. ఇంగువలో యాంటీ ఒబెసిటీ గుణాలు ఉంటాయి. ఇవి వెయిట్ లాస్ అయ్యేందుకు హెల్ప్ చేస్తాయి. ప్రతి రోజూ ఇలా ఒక గ్లాస్ ఇంగువ నీటిని తాగితే.. సింపుల్ గా బరువు తగ్గొచ్చు. ఇంగువ నీటితో అధిక బరువునే కాకుండా.. తల నొప్పిని కూడా తగ్గించు కోవచ్చు. అంతే కాకుండా పీరియడ్స్ లో వచ్చే నొప్పి కూడా ఇంగువ నీళ్లు బాగా ఉపయోగ పడతాయి.

# తొలి తరం వైద్యురాలు

రుక్మాబాయి రావత్ (నవంబర్ 22, 1864 – సెప్టెంబర్ 25, 1955) బ్రిటిష్ ఇండియాలో తొలి మహిళా వైద్యులలో ఒకరు. కాదంబిని గంగూలీ, ఆనందీబాయి జోషిలు 1886లో వైద్యశాస్త్రంలో డిగ్రీ పొందిన తొలి భారతీయ మహిళలు కాగా కాదంబిని గంగూలీ మాత్రం ప్రాక్టీసు చేసింది. తద్వారా రుక్మాబాయి వైద్యవృత్తిని అవలంబించిన రెండవ మహిళగా పేరు పొందింది. చారిత్రాత్మకమైన "ఏజ్ ఆఫ్ కన్సెంట్ చట్టం 1891" ఏర్పడటానికి రుక్మాబాయి ముఖ్య కారణం. రుక్మాబాయి మహారాష్ట్రకు చెందిన ఒక వడ్రంగి కుటుంబంలో జనార్దన్ పాండురంగ్, జయంతిబాయి దంపతులకు జన్మించింది. రుక్మా బాయికి ఎనిమిదేళ్ల వయసులో తండ్రి మరణించాడు. జయంతి బాయి తన ఆస్తినంతటిని రుక్మాబాయి పేరుమీదకు మార్పించింది. ఆమెకు 11 యేళ్ల వయసులో తల్లి ఆమెను 19 యేళ్ల దాదాజీ భికాజీకి ఇచ్చి వివాహం జరిపించింది. జయంతి బాయి డా.సఖారాం అర్జున్ ను వివాహం చేసుకుంది. కానీ రుక్మాబాయి వారితో పాటు జీవిస్తూ ఫ్రీ మిషన్ చర్చ్ లైబ్రరీ పుస్తకాలను చదువుతూ విద్యను గడించింది. రుక్మాబాయి, ఆమె తల్లి ప్రార్థనా సమాజం, ఆర్య మహిళా సమాజం సభలకు వారం వారం హాజరయ్యే వారు. దాదాజీ తల్లి మరణించిన తర్వాత అతడు తన మేనమామ వద్ద పెరిగాడు. అక్కడి వాతావరణం కారణంగా దాదాజీ సోమరి పోతుగా, దుర్మార్గుడిగా తయారయ్యాడు. రుక్మాబాయి తన 12వ యేట తన భర్త దాదాజీ వద్దకు వెళ్లడానికి తిరస్కరించింది. ఆమె పెంపుడు తండ్రి డా.సఖారాం అర్జున్ ఆమె నిర్ణయానికి మద్దతుగా నిలిచాడు. దానితో దాదాజీ కోర్టును ఆశ్రయించాడు. పేనీ, గిల్బర్ట్, సయానీ మొదలైన వకీళ్ల ద్వారా రుక్మాబాయి దాదాజీతో కలిసి జీవించక పోవడానికి కల కారణాలను కోర్టుకు తెలిపింది.



"వివాహ హక్కుల పూర్వస్థితి" ని కోరుతూ కోర్టులో దాదాజీ భికాజీ వేసిన భికాజి వర్సస్ రుక్మాబాయి కేసుపై 1885లో రాబర్ట్ హిల్ పిన్హే అనే న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ వివాహ హక్కులపై పూర్వపు ఇంగ్లీషు తీర్పులు అక్కడ వర్తించవని, అవి పరిణతి చెందిన వయోజనులకు మాత్రమే ఉద్దేశించినవని, ప్రస్తుత కేసులో రుక్మాబాయికి నిస్సహాయ స్థితిలో బాల్యంలో వివాహం అయ్యిందనీ, ఇటువంటి కేసులపై ఇంతకు ముందు హిందూ చట్టాలలో తీర్పు వెలువడ లేదని పేర్కొంటూ కేసును కొట్టివేశాడు. 1886లో ఈ కేసు పునర్విచారణకు వచ్చినప్పుడు జె.డి.ఇన్వెరారిటి, తెలాంగ్ మొదలైన లాయర్లు రుక్మాబాయి పక్షాన వాదించారు. ఈ కేసుపై సమాజంలో రుక్మాబాయిని సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ అనేక చర్చలు జరిగాయి. కొందరు హిందువులు చట్టం హిందూ ఆచార వ్యవహారాలను గౌరవించడం లేదని ఆందోళనకు దిగారు. పిన్హే తీర్పుపై నేటివ్ ఒపీనియన్, మరాఠా అనే పత్రికలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తపరుస్తూ దాదాజీ పక్షాన నిలిచాయి. ఈ సమయంలోనే టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఒక భారతీయ మహిళ అనే కలం పేరుతో వరుసగా రుక్మాబాయి వ్రాసిన వ్యాసాలు ప్రజలలో కదలికను తెచ్చింది. ఈ కేసులో 1887, మార్చి 4వ తేదీన జస్టీస్ ఫరాన్ తీర్పు చెబుతూ రుక్మా బాయిని భర్తతో కలిసి ఉండాలని లేదా 6 నెలలు కారాగారంలో ఉండాలని ఆదేశించాడు. రుక్మాబాయి ధైర్యంగా ఈ తీర్పును అంగీకరించే కంటే గరిష్టంగా శిక్షను అనుభవించ డానికి సిద్ధంగా ఉన్నానని బదులు ఇచ్చింది. బాలగంగాధర్ తిలక్ తన "కేసరి" పత్రికలో రుక్మాబాయి తిరుగుబాటు ఇంగ్లీషు చదువుల ప్రభావమని పేర్కొన్నాడు. హిందూ మతం ప్రమాదంలో పడి పోయిందని వ్యాఖ్యానించాడు. మాక్స్ ముల్లర్ ఈ విషయంలో తన అభిప్రాయం చెప్తూ ఈ సమస్యకు న్యాయ పరమైన తీర్పులు సమాధానం కాజాలవని, రుక్మాబాయి విద్యాబుద్ధులే ఆమెను ఆమె కోరిన రీతిలో తీర్పు చెప్పే న్యాయాధి కారిగా మారుస్తుందని అభిప్రాయ పడ్డాడు.

1888లో దాదాజీతో 2000 రూపాయలు చెల్లించి తెగతెంపులు చేసుకునే విధంగా అంగీకారం కుదిరింది. ఆ తరువాత రుక్మాబాయి ఇంగ్లాండులో చదువు కోవడానికి బయలు దేరింది. కామా హాస్పెటల్‌కు చెందిన డా.ఎడిత్ పెచె రుక్మాబాయిని చదువు కోవడానికి ప్రోత్సహించాడు. కావలసిన ధనాన్ని సమకూర్చాడు. ఆమె 1889లో ఇంగ్లాండు వెళ్లి అక్కడి "లండన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ఫర్ వుమెన్"లో విద్యనభ్యసించింది. అక్కడ ఆమె చదువుకు పలువురు ఆర్థికంగా అండగా నిలిచారు. 1918లో ఆమె వుమెన్స్ మెడికల్ సర్వీస్‌లో చేరే అవకాశాన్ని తిరస్కరించి రాజ్‌కోట్ లోని స్టేట్ హాస్పిటల్ ఫర్ వుమెన్‌లో చేరింది. ఆమె ముఖ్య వైద్య అధికారిణిగా 35 సంవత్సరాలు పని చేసి బొంబాయిలో 1930లో పదవీ విరమణ చేసింది. తరువాత కూడా ఆమె సంఘ సంస్కరణలను కొనసాగించింది. "పరదా, దాని నిషేధానికి ఆవశ్యకత" అనే కరపత్రాన్ని ప్రచురించింది. 2016లో ఆమె జీవితచరిత్ర ఆధారంగా "రుక్మాబాయి భీమరావ్ రావత్" అనే మరాఠీ సినిమా వెలువడింది. అనంత్ మహదేవన్ ఆ సినిమా దర్శకుడు కాగా తనిషా చటర్జీ ముఖ్య భూమికను నిర్వహించింది.

# టూత్ బ్రష్‌లను టాయిలెట్

## రూమ్‌లో పెడుతున్నారా..!

టూత్ బ్రష్.. ఇది లేకపోతే మనకు పని స్టార్ట్ కాదు. రోజూ మనం ఉపయోగించే వస్తువుల్లో ఇది కూడా ఒకటి. రోజుకు కనీసం రెండు సార్లు అయినా బ్రష్ చేయడం మంచిదని వైద్య నిపుణులు చెబుతూ ఉంటారు.ఉదయం, రాత్రి బ్రష్ చేయడం వల్ల దంతాలు స్ట్రాంగ్ గా, బలంగా ఉంటాయి. అలాగే పళ్లు కూడా తెల్లగా ఉంటాయి. కాబట్టి బ్రష్ ని ఎప్పుడూ జాగ్రత్తగా ఉంచుకోవాలి. దుమ్ము, ధూళి పడకుండా చూసుకోవాలి.అయితే కొంత మంది టూత్ బ్రష్ లను బాత్రూమ్ లో పెడుతూంటారు. ఇది మంచి పద్ధతి కాదని నిపుణులు చెబుతున్నారు. టూత్ బ్రష్ ని టాయిలెట్ లో ఉంచి చాలా సమస్యలు వస్తాయట.. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.టూత్ బ్రష్ ని టాయిలెట్ లో ఉంచడం వల్ల క్రిములు ఎక్కువగా చేరే ప్రమాదం ఉంది. ఎందుకంటే బాత్ రూమ్ లో వాతావరణం తేమగా ఉంటుంది. దీని వల్ల రోగకారక క్రిములు ఎక్కువగా తిరుగుతాయి. ఇవన్నీ కూడా అంటు వ్యాధులకి కారణం అయ్యే అవకాశం ఉంది. అంతే కాకుండా బ్రష్ ని బాత్ రూమ్ లో ఉంచడం వల్ల.. కంటికి కనిపించని విసర్జన అవశేషాలు చేరే అవకాశం ఉంది. ఫ్లష్ చేసేటప్పుడు వచ్చే నీటి బిందువుల ద్వారా క్రిములపై చేరుతాయి. టాయిలెట్ లో బ్రష్ ఉంచడం వల్ల.. కంటికి కూడా కనిపించని సూక్ష్మ క్రిములు కూడా బ్రష్ లోకి చేరతాయి. ఇవి మనకు తెలియకుండా బాడీలోకి చేరి.. వ్యాధులు కలుగజేసేందుకు కారకులు అవుతాయి. బ్రష్ ని వీలైనంత వరకూ బాత్ రూమ్ కి దూరంగా ఉంచడమే మంచిది. కాస్త గాలి, ఎండ తగిలే ప్రాంతంలో పెడితే.. ఎండ వేడికి క్రిములు నశిస్తాయి. ఒకవేళ కుదరని సమయంలో బాత్ రూమ్ లో పెడితే బ్రష్ కేసులు వాడటం మంచిది. దీని వల్ల క్రిములు చేరకుండా ఉంటాయి. అలాగే అప్పుడప్పుడు టూత్ బ్రష్ లను వేడి నీటిలో ముంచి లేపితే చాలా మంచిది.

# తలనొప్పి తీవ్రంగా వేధిస్తోందా?

కార్యాలయాల్లో ఉద్యోగులు.. మార్కెట్లో వ్యాపారులు.. స్కూళ్లల్లో విద్యార్థులు.. ఇంట్లో గృహిణులు.. ఇలా నేటి కాలంలో ప్రతి ఒక్కరూ అనేక రకాలుగా ఒత్తిడికి గురవుతున్నారు. చేయాల్సిన పనులు ఇన్ టైంలో చేయలేకపోవడంతో ప్రెషర్ కు గురవుతారు. ఈ సమయంలో తలనొప్పి తీవ్రంగా వేధిస్తుంది. చాలా మంది తలనొప్పిని తేలికగా తీసుకుంటారు. ఏదైనా బామ్ రాసుకుంటే సరిపోతుంది అని అనుకుంటారు. కానీ తలనొప్పి కూడా ఒక వ్యాధి అని గుర్తించాలి. ఇది ఒక్కోసారి ప్రాణం పోయేంత పనిచేస్తుంది. అయితే తలనొప్పి వల్ల కొన్ని వ్యాధులకు గురవుతారు. అందువల్ల దీనిని నిర్లక్ష్యం చేయకుండా సరైన చికిత్స తీసుకోవాలి. అయితే తలనొప్పి వల్ల ఎలాంటి వ్యాధులకు గురవుతారు? తలనొప్పి గురించి చాల మంది పెద్దగా పట్టించుకోరు. కానీ ఇది రాను రాను మైగ్రేన్ కు దారి తీస్తుంది. తలనొప్పి క్రమంగా పెరుగుతుందంటే ఇది ఆ స్టేజికి వెళ్లే అవకాశం ఉందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కొంత మందికి తలనొప్పి ఇలా వచ్చి అలా వెళ్తుంది. కానీ కొందరికి మాత్రం కనీసం గంట సేపు వరకు వేధిస్తుంది. ఇలాంటి సమయంలో కళ్లు మూసుకుపోయినట్లు అవుతాయి. తల తిరుగుతుంది. ఇలాంటి పరిస్థితిని మైగ్రేన్ గానే భావించాలి. పని ఒత్తిడి వల్ల తలనొప్పి రాగానే కాస్త రిలాక్స్ కావడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే తరుచూ ఇలా తలనొప్పి వస్తే మాత్రం అస్సలు నిర్లక్షయం చేయకూడదని అంటున్నారు. ఇలాంటి తలనొప్పి వయసుతోసంబంధం లేకుండా చిన్నారుల నుంచి పెద్దవాళ్ల వరకు అందరికీ ఉంటుంది. చిన్నపిల్లలో తలనొప్పి ఎక్కువగా వస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది. పెద్దవాళు కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. లేకుండా కాస్త ఒత్తిడికి గురై తల తిరిగి కిందపడిపోయే ప్రమాదం ఉంది.

# వింటర్‌లో హనీమూన్ ప్లాన్ చేస్తున్నారా...

కొత్తగా పెళ్లయిన జంటలు తమ జీవిత భాగస్వామితో సరాదాగా గడిపేందుకు హనీమూన్‌కు వెళ్తుంటారు. ముఖ్యంగా వింటర్ సీజన్‌లో హనీమూన్‌కు వెళ్లేవారు హిల్‌స్టేషన్లను ఎక్కువగా ప్రాముఖ్యతనిస్తుంటారు. అలాంటి జంటలు విహరించేందుకు భారతదేశంలో చాలా ప్రదేశాలే ఉన్నాయి. ఇక, కేరళలో ఇలాంటి ప్రదేశాలకు కొదవేలేదు.. ఇక్కడి బీచ్‌లలో సరదాగా విహరిస్తూ, అద్భుతమైన పర్వత ప్రాంతాలను వీక్షించొచ్చు. ఇంకా బోటులో షికార్లు కూడా చేయొచ్చు. ఇక్కడ అనేక అందమైన ప్రదేశాలు ఉంటాయి. ఈ ప్రశాంతమైన వాతావరణంలో జీవిత భాగస్వామితో కలిసి ఎంతో ఆనందంగా గడపొచ్చు. రండి కేరళలోని ఆ ప్రదేశాలేంటో చూద్దాం..అలెప్పీహనీమూన్‌కు వెళ్లేవారు కేరళలో సందర్శించాల్సిన ప్రదేశాలలో ముఖ్యంగా అలెప్పి ఉంటుంది. ఈ ప్రదేశం దేశవిదేశాల నుంచి వచ్చే పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ ప్రాంతమంతా పచ్చని తీవాచి పరచినట్లు ఉంటుంది. ఎటుచూసినా కనిపించే కొబ్బరిచెట్లు పర్యాటకులను పలకరిస్తూ ఉంటాయి. అందమైన బీచ్‌లతో పాటు హౌస్ బోట్ ప్రయాణాన్ని కూడా ఇక్కడ ఆస్వాదించొచ్చు. ఇక, పెళ్లయిన కొంతజంటలకు ఈ ప్రాంతం ఎంతో అనువుగా సౌకర్యవంతంగా ఉంటుంది.కోవళమ్ బీచ్

కొత్తగా పెళ్లయిన జంటలు సందర్శించేందుకు కోవళము బీచ్ ఎంతో బాగుంటుంది. సముద్రపు అలల తీరాన భాగస్వామితో కలిసి మీ విషయాలను పంచుకోవచ్చు. కేరళలోని తిరువనంతపురంలో అరేబియా సముద్రానికి చేరువలో ఉన్న తీర పట్టణం కోవలం. ఇక్కడ అన్నిరకాల సముద్రపు ఆహారాన్ని రుచి చూడొచ్చు. ఇంకా ఇక్కడ సందర్శించేందుకు అనేక రకాల ప్రదేశాలున్నాయి. పద్మనాభపురం ప్యాలెస్, కరమన్ నది, వెల్లయని సరస్సులు ఇక్కడి ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలు. సాయంత్రం సమయంలో ప్రత్యేకమైన లైట్ హౌస్ బీచ్ అందాలను తిలకించాల్సిందే. అలాగే శంఘుముఖం బీచ్ కూడా ఎంతో ఆహ్లాదభరితంగా ఉంటుంది.వయనాడ్ప్రకృతి ఒడిలో జీవిత భాగస్వామితో కలిసి విహరించాలనుకునే వారు తప్పకుండా కేరళలోని వయానాడ్‌ను సందర్శించాల్సిందే. హనీమూన్‌కు వెళ్లే జంటలకు ఈ ప్రదేశం ఎంతో ఉత్తమమైనది. ఇక్కడి ప్రకృతి అందాలలో క్రొ జంటలు ఎంతో సరదాగా గడిపేయొచ్చు. ఇంకా ఇక్కడ విభిన్నరకాల వన్యప్రాణులను చూడడంతో పాటు బోటింగ్ వంటి సాహస కార్యకలాపాలను కూడా చేయొచ్చు. వయనాడ్‌కు సమీపంలో ఉండే ఊటీ, కూర్గ్, కన్నూర్, మైసూర్ వంటి ప్రముఖ పర్యాటక స్థలాలను కూడా సందర్శించొచ్చు.కుమారకొం

హనీమూన్ జంటలకు కేరళలోని మరో ఉత్తమ గమ్యస్థానం కుమారకొం. ఈ ప్రదేశం కొత్తగా పెళ్లయిన జంటలు విహరించేందుకు ఎంతో అద్భుతంగా ఉంటుంది. ఇక్కడి సరస్సులలోని బోట్‌లలో ప్రయాణం చేయొచ్చు. ఈ ప్రాంతం చుట్టూ ఎటు చూసినా పర్యాటకులకు పచ్చని అందాలే తారసపడతాయి. అనేక వృక్ష, జంతు జాలాలను ఇక్కడ మనం చూడొచ్చు. ఇక్కడ సందర్శించేందుకు ఎన్నో పురాతన ఆలయాలు, వేల చరిత్ర కలిగిన మ్యూజియంలు కూడా ఉన్నాయి. అవి పర్యాటకులను కొన్ని వేల సంవత్సరాల వెనక్కి తీసుకువెళతాయి. ఇక్కడి జలపాతాల్లో జలకాలడొచ్చు.మున్నార్కొత్తగా పెళ్లయిన జంటలు విహరయాత్రకు వెళ్లేందుకు కేరళలోని మున్నార్ ఎంతో అద్భుతమైన ప్రదేశమని చెప్పుకోవచ్చు. ఇక్కడ ప్రకృతి అందాలతో కూడిన సరస్సులు ఎన్నో ఉంటాయి. ఇంకా ఇక్కడ ఎటుచూసిన కనిపించే పర్వతాలు, జలపాతాల సవ్వడులతో ఈ ప్రదేశం ఎంతో ఆహ్లాదభరితంగా ఉంటుంది. ఇక్కడి టీ ఎస్టేట్‌లు కూడా సందర్శించదగ్గ ప్రదేశాలే. మున్నార్‌లో పర్యాటకుల సందర్శనకు ఎరవికులం నేషనల్ పార్క్, కుండల సరస్సు, టీ మ్యూజియం వంటి వివిధ ప్రదేశాలు ఉన్నాయి. ముఖ్యంగా భాగస్వామితో కలిసి నడిచేందుకు ఇక్కడ ఎంతో అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయి.

# ఇలా చేస్తే 7 రోజుల్లోనే తెల్లగా అవుతారు?

ఇలా చేస్తే 7 రోజుల్లోనే తెల్లగా అవుతారు?పెరుగు కేవలం మన శరీర ఆరోగ్యానికే కాదు చర్మ ఆరోగ్యానికి కూడా చాలా రకాలుగా మేలు చేస్తుంది. ఎందుకంటే పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ మృత చర్మ కణాలను ఈజీగా తొలగిస్తుంది. అలాగే చర్మానికి సహజమైన మెరుపును తెస్తుంది.ఇంకా నిస్తేజాన్ని తిప్పికొడుతుంది. నల్ల మచ్చలను ఈజీగా తొలగిస్తుంది.పెరుగులో ఉండే జింక్ నల్ల మచ్చలను ఈజీగా తొలగించి చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో బాగా సహాయపడుతుంది. పెరుగులో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను నివారించడంలో కూడా చాలా బాగా సహాయపడతాయి. పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ చర్మంపై ముడుతలను తొలగించడంలో కూడా బాగా సహాయపడుతుంది.ఒక టీస్పూన్ కాఫీ పౌడర్‌లో చిటికెడు పసుపు, ఒక టీస్పూన్ పెరుగు కలిపి రాసుకుంటే ముఖంపై ఉన్న బ్లాక్ హెడ్స్ అన్ని చాలా ఈజీగా తొలగిపోతాయి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి పట్టించి ఒక 20 నిమిషాల తర్వాత కడిగేయాలి. బాత్రూం లో మొబైల్ ని ఉపయోగించడం చాలా ప్రమాదకరమని ఇందుకు గల కారణం ఏమిటంటే బాత్రూం లో మొబైల్ వాడడం వల్ల పైల్స్ వచ్చే ప్రమాదం ఉంటుందట. తీవ్రమైన నొప్పి కొన్నిసార్లు రక్తస్రావం కూడా అయితుందని తెలియజేస్తున్నారు.. మలం ద్వారా హెమోరాయిడ్లు సైతం సంభవించే అవకాశం ఉంటుంది. బాత్రూం లో పలు రకాల బ్యాక్టీరియాలు ఉంటాయి. ఇలాంటి పరిస్థితులలో బాత్రూం లో ఎక్కువసేపు కూర్చొని మొబైల్ ఉపయోగిస్తే ఆ బ్యాక్టీరియా ఈ ఫోన్ కు సైతం అతుక్కుపోతాయట. ఆ తర్వాత మొబైల్ ద్వారా నోటి ద్వారా ఇతర మార్గాల ద్వారా సులభంగా శరీరంలోకి ప్రవేశిస్తాయని నిపుణులు తెలుపుతున్నారు. అంతేకాకుండా బాత్రూం లో కూర్చుని మొబైల్ చూస్తూ ఉండడం వల్ల.. రక్తనాళాల పైన వెరికోస్ వెయిన్ అనే బ్యాక్టీరియా సైతం శరీరంలోకి ప్రవేశిస్తుందట.అందుకే బాత్రూం కి మొబైల్ కి వెళ్ళేటప్పుడు సెల్ ఫోన్ తీసుకోకపోవడమే మంచిదట. వెస్టన్ టాయిలెట్ ఉంటే సీటు పైన కూర్చునేటప్పుడు కచ్చితంగా పాదాల కింద ఏదైనా స్టూలు వేసుకొని కూర్చోవడం మంచిది. ఇది మీ కూర్చొని బంగిమలు సైతం మెరుగుపరిచేలా చేస్తుందట. అయితే ఇలాంటి తప్పులు చేసేవారు ఇకమీదటైనా మొబైల్ ని బాత్రూంకి వెళ్ళేటప్పుడు తీసుకోకుండా వెళ్లడం మంచిది. ఈ ప్యాక్ ముఖంపై ఉన్న బ్లాక్ హెడ్స్ ను పోగొట్టడానికి చాలా బాగా సహాయపడుతుంది.అలాగే రెండు టీస్పూన్ల పెరుగులో ఒక టీస్పూన్ తేనె, నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. ఒక 15 నిమిషాల తర్వాత చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే ముఖంపై ఉన్న నల్ల మచ్చలు ఈజీగా తొలగిపోతాయి.రెండు టీస్పూన్ల ఓట్ మీల్ పౌడర్‌లో ఒక టీస్పూన్ పెరుగు, రోజ్ వాటర్ వేసి బాగా కలిపి దీన్ని మీ ముఖానికి అప్లై చేసి ఒక 10 నుంచి 15 నిమిషాలు వదిలేయండి.. అది ఆరిన తర్వాత చల్లటి నీటితో ముఖం శుభ్రంగా కడుక్కోవాలి.ఇక ఓట్స్ కొల్లజెన్ ఉత్పత్తిని పెంచడానికి, చర్మపు రంగును మెరుగుపరచడంలో చాలా బాగా సహాయపడతాయి.కాబట్టి ఖచ్చితంగా ఈ టిప్స్ పాటించండి. ముఖం 7 రోజుల్లోనే తెల్లగా కాంతివంతంగా మారిపోతుంది..

# కార్తీక మాసంలో

## ఈ శివాలయాలను సందర్శించాల్సిందే...

కార్తీక మాసం సందర్భంగా చాలామంది దేశంలో ప్రసిద్ధిచెందిన శివాలయాలను సందర్శించాలనుకుంటారు. కర్ణాటక రాష్ట్రంలో కూడా ప్రసిద్ధిచెందిన శివాలయాలు చాలానే ఉన్నాయి. వాటిని ఈ కార్తీక మాసంలోనే సందర్శించొచ్చు. ఈ మాసంలో శివాలయాలను సందర్శించి ఎంతో భక్తితో పూజలు చేస్తే భగవంతుని అనుగ్రహం లభిస్తుందని చాలామంది నమ్మకం. కర్ణాటకలోని ఈ ప్రసిద్ధ శివాలయాల గురించి తెలుసుకుందాం పదండి..కోటిలింగేశ్వరాలయంప్రపంచంలోనే అత్యధిక లింగాలను కలిగి ఉన్న ఆలయం కోటిలింగేశ్వరాలయం. ఇది కోలార్ జిల్లాలోని కమ్మసంద్రలో నెలకొని ఉంది. ఇక్కడి శివలింగం ప్రపంచంలోనే పెద్దది. 108 అడుగుల ఎత్తులో శివలింగం, 35 అడుగుల ఎత్తులో నందివిగ్రహం ఇక్కడ లెక్కించలేని శివలింగాలు మనకు దర్శనమిస్తాయి. ఈ శివలింగాలు రకరకాల సైజుల్లో ఉంటాయి. ఈ ఆలయం కర్ణాటకలోని బంగారు గనులకు ప్రసిద్ధి చెందిన కోలార్ నగరంలో ఉంది. ఈ ఆలయాన్ని ప్రశాంతమైన వాతావరణంలో అద్భుత వాస్తు కళా నైపుణ్యంతో నిర్మించారు. ఇక్కడకు వచ్చే భక్తులకు శివసన్నిధానంలో ఉన్న భావనను కలిగిస్తుంది. ఆలయం లోపలికి వెళ్లేకొద్దీ ఒక అడుగు మొదలుకొని, నాలుగైదు అడుగుల ఎత్తు వరకూ శివలింగాలు భక్తులకు దర్శనమిస్తూనే ఉంటాయి. వీటన్నింటి మధ్యలో అతి భారీ శివలింగం ఒకటి ఉంటుంది. దానికి అభిముఖంగా నందీశ్వరుడి విగ్రహం ఆకాశాన్ని తాకుతున్నాయా అన్నట్లుగా కనిపిస్తాయి.మహాబలేశ్వర్ ఆలయం గోకర్ణకర్ణాటకలోని ప్రముఖ శైవక్షేత్రంగా ప్రసిద్ధిచెందింది గోకర్ణ మహబలేశ్వర్ ఆలయం. ఇది కర్ణాటకలోని అత్యంత ప్రసిద్ధ శివాలయాల్లో ఒకటిగా పేరుగాంచింది. ఈ ఆలయం ఉత్తర కన్నడలో అంటే కార్వార్ బీచ్‌లో ప్రవహించే అరేబియా సముద్రం ఎదురుగా ఉంటుంది.

# టాటా నుంచి మరో 4 ఈవీ కార్లు..

ప్రముఖ ఆటో వాహన కంపెనీ టాటా మోటార్స్ ఈ సంవత్సరం కొత్త కార్లను మార్కెట్‌లోకి తీసుకు రానుంది. టాటా మోటార్స్‌తో పాటు దాని అనుబంధ జగ్వార్ ల్యాండ్ రోవర్ (జేఎల్ఆర్) బ్రాండ్ పై కూడా కొత్త కార్లను మార్కెట్‌లోకి తీసుకు రానుంది.వచ్చే సంవత్సరం ప్రారంభం నాటికి మరో 4 కొత్త విద్యుత్ కార్లను తీసుకురావాలని టాటా మోటార్స్ నిర్ణయించింది. వాణిజ్య వాహనాల విభాగంలో హైడ్రోజన్ వాహనాలను మార్కెట్‌లోకి తీసుకురానుంది. త్వరలోనే అప్‌డేట్ చేసిన నెక్సాన్ కారును కూడా మార్కెట్‌లోకి తీసుకురానుంది. అప్‌డేట్ నెక్సాన్ ఈవీ మార్కెట్‌లోకి తీసుకు వచ్చిన వెంటనే హారియర్ విద్యుత్ కారును లాంచ్ చేయనుంది. ఈ సంవత్సరమే పంచ్ ఈవీ కారు కూడా మార్కెట్లోకి తీసుకు వచ్చేందుకు టాటా మోటార్స్ నిర్ణయించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో టాటా ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న కర్వ్ ఈవీ కారు కూడా మార్కెట్‌లోకి తీసుకు వస్తామని కంపెనీ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ వెల్లడించారు. ఈ సంవత్సరం చివరి నాటికి రేంజ్ రోవర్, రేంజ్ రోవర్ స్పోర్ట్స్ విద్యుత్ కార్ల బుకింగ్స్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. జాగ్వార్ ఈవీ కార్లను 2024లో మార్కెట్‌లోకి తీసుకు రానున్నట్లు తెలిపారు. కమర్షియల్ వాహనాల్లో సీఎన్జీ వెర్షన్‌లో కొన్ని కొత్త వాటిని మార్కెట్‌లోకి తీసుకు వస్తామన్నారు. ప్రస్తుతం టాటా మోటార్స్ నెక్సాన్, టిగోర్, టియాగో బ్రాండ్స్‌లో విద్యుత్ కార్లను విక్రయిస్తోంది.

# డయాబెటిస్ ఉన్నవాళ్లు

## ఈ నీళ్లు రోజూ తాగితే..!

ఈ మధ్య కాలంలో సమస్యలు అనేవి చాలా చిన్న వయస్సులోనే వచ్చేస్తున్నాయి. ఒకప్పుడు 50 సంవత్సరాలు వచ్చాక వచ్చే సమస్యలు.. ఇప్పటి రోజుల్లో 30 సంవత్సరాలు రాక ముందే వచ్చేస్తున్నాయి.మారిన జీవనశైలి అలవాట్లు, బిజీ లైఫ్ స్టైల్, నిద్రలేమి, ఒత్తిడి వంటి అనేక రకాల కారణాలతో ఈ మధ్య కాలంలో చాలా చిన్న వయసులోనే డయాబెటిస్ బారిన పడుతున్నారు. డయాబెటిస్ నియంత్రణలో లేకపోతే కిడ్నీ, గుండె, ఊపిరితిత్తులు, కంటికి సంబంధించిన సమస్యలు వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంది. డయాబెటిస్ ఉన్నవారు డయాబెటిస్ నియంత్రణలో ఉంచే ఆహారం మీద శ్రద్ధ పెట్టాలి. డయాబెటిక్ పేషెంట్స్ ఫైబర్ సమృద్ధిగా ఉన్న ఆహారాలను తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయనప్పుడు అలాగే ఉత్పత్తి చేసే ఇన్సులిన్ ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించ లేనప్పుడు డయాబెటిస్ సమస్య వస్తుంది.శనగలులో డైటరీ ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ముఖ్యంగా రాఫినోస్ అనే కరిగే ఫైబర్ శనగలులో పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రతి రోజు ఒక బౌల్ లో ఒక స్పూన్ శనగలను నీటిని పోసి రాత్రి సమయంలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే సరిపోతుంది. శనగల్లో ఉన్న వంద శాతం పోషకాలు మన శరీరానికి అందుతాయి. బార్లీలో దాదాపు 6 గ్రాముల కరిగే ఫైబర్ ఉంటుంది. బార్లీ తీసుకుంటే.. కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ తగ్గించడానికి సహాయపడుతుంది. బార్లీ మీ డైట్‌లో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి, ఇది వాపును కూడా తగ్గిస్తుంది. ఒక స్పూన్ బార్లీ గింజలను గ్లాసు నీటిలో వేసి ఉడికించి ఆ నీటిని వడకట్టి తాగాలి. సబ్జా గింజలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియను తగ్గించి.. పిండి పదార్థాలను త్వరగా.. గ్లూకోజ్‌గా మార్చడాన్ని నియంత్రిస్తుంది. సబ్జా గింజలు డయాబెటిస్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది, వారికి సూపర్ ఫుడ్‌గా పని చేస్తుంది. ప్రతి రోజు ఒక గ్లాస్ నీటిలో అరస్పూన్ గింజలను వేసి గంట అలా వదిలేస్తే ఆ గింజలు జెల్లీ మాదిరిగా ఉబ్బుతాయి.ఆ తర్వాత గింజలతో సహా ఆ నీటిని తాగాలి.

# వైద్య చరిత్రలో సంచలనం..

ప్రస్తుతం సోషల్ మీడియా ప్రతి ఒక్కరికి అందుబాటులోకి వచ్చింది. ఈ క్రమంలోనే ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా కూడా ఇట్టే తెలుసుకోగలుగుతున్నాడు మనిషి. అరచేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ లోనే ప్రపంచాన్ని మొత్తం చుట్టెయ్యగలుగుతున్నాడు అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఇలా ఇంటర్నెట్లో వెలుగులోకి వచ్చే ఎన్నో విషయాలు అటు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తూ ఉంటాయి. నేటి అధునాతన టెక్నాలజీతో ఇక అసాధ్యాన్ని సైతం సుస్సాధ్యాన్ని చేస్తున్న తీరు ప్రతి ఒక్కరిని కూడా సమరమాశ్చర్యాలకు గురి చేస్తూ ఉంటుంది అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఇటీవల కాలంలో ఈ అధునాతన టెక్నాలజీలో వైద్య రంగంలో వస్తున్న మార్పులు అయితే నమ్మశక్యం కాని విధంగా ఉన్నాయి అన్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు వెలుగులోకి వచ్చిన ఘటన కూడా ఇలాంటి కోవలోకి చెందినదే. ఏకంగా టెక్నాలజీని ఉపయోగించి ఇప్పుడు వరకు ఎక్కడ కని వీని ఎరగని రీతిలో ఒక అద్భుతమైన ప్రయోగాన్ని విజయవంతం చేశారు వైద్యులు. స్పెయిన్ లో స్వలింగ సంపర్కులు ఏకంగా మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఇందులో కొత్త ఏముంది అంటారా.. అయితే ఒక అరుదైన పద్ధతిలో ఇలా ఈ స్వలింగ సంపర్కుల జంట మగ బిడ్డకు జన్మనివ్వడం గమనార్హం. ఇంతకీ ఆరుదైన పద్ధతి ఏంటో తెలుసా ఏకంగా ఆ పసికందు ఇద్దరి గర్భాలలో కూడా పెరగడం గమనార్హం. అదేంటి అది ఎలా సాధ్యమవుతుంది అనుకుంటున్నారా.. వివరాల్లోకి వెళ్తే.. గత నెల 30న జన్మించిన చిన్నారి ఇద్దరి గర్భాలలో కూడా పెరిగింది. ఈ రకం చికిత్సను %×చీఎూఎవశ్రీశ్రీ% అని అంటారు. దీని ప్రకారం ఇస్టేఫెమియా అనే 30 ఏళ్ల మహిళ గర్భంలోకి ముందుగా వీర్యాన్నీ ప్రవేశపెట్టారు. ఐదు రోజుల తర్వాత ఇక పిండం అభివృద్ధిని గమనించి.. ఇక ఆమె భాగస్వామి అయినా గర్భానికి పిండాన్ని బదిలీ చేశారు. ఇక ఇలా ఇద్దరి గర్భాల్లో పిండం పెరగగా.. ఇటీవలే మగ బిడ్డకు జన్మనిచ్చారు. అయితే ఇలా స్పెయిన్ లో జరగడం ఇదే మొదటిసారి అని చెప్పాలి.

# బాత్రూంలో మొబైల్ యూజ్ చేస్తున్నారా..

మనం ఎక్కడికి వెళ్లినా కూడా కచ్చితంగా మొబైల్ ని తీసుకువెళ్లడం అలవాటుగా మారుతోంది.అలా బాత్రూం కి వెళ్ళినప్పుడు కూడా చాలా మంది మొబైల్స్ ని వెంట తీసుకొని వెళ్తూ ఉన్నారు.కొంతమంది బాత్రూం లో కూర్చొని పాటలు వినడం లేకపోతే వార్తలు వినడం వంటివి చూస్తూ ఉన్నారు. చాలా మంది అలా చూస్తూ బాత్రూం లోనే గంటల తరబడి ఉంటున్నట్లుగా కొన్ని నివేదికలు తెలియజేస్తున్నాయి. నిజానికి ఇలా చేయడం ఆరోగ్యానికి చాలా హానికరమట. ఆరోగ్య నిపుణులు సైతం ఈ విషయం పైన పలు విషయాలను తెలియజేస్తూ ఉన్నారు. వీటి గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.

# తెలుగు ప్రజల హృదయేశ్వరీ



తెలుగు చలనచిత్ర చరిత్రలో స్వర్ణ యుగానికి చెందిన గొప్ప చిత్రంగా మల్లీశ్వరి ఖ్యాతి గాంచింది. ఆ సినిమా భారతదేశం లోనే కాక ఇతర దేశాలలో కూడా చాలా రోజుల పాటు ప్రదర్శింప బడింది. రాచరికపు ఆడంబరాలను, ఆచారాలను చిత్రించినా ఆ సినిమా కమ్యూనిస్టు దేశమైన చైనా లోనే వంద రోజులకు పైగా ఆడింది. ఆ సినిమాకు మాటలు, పాటలు, కళ, నటన, సంగీతం, ఛాయా గ్రహణం, ఎడిటింగులతో సహా అంతా తానై బి.ఎన్.రెడ్డి నడిపించినవే. అందుకే కృష్ణశాస్త్రి "మల్లీశ్వరి సృష్టిలో మేమంతా నిమిత్త మాత్రులం. బి.ఎన్.రెడ్డి దీనికి సర్వస్వం." అన్నారు. మల్లీశ్వరి బహుళ ప్రజాదరణ పొందిన చిత్రం. బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి (బి.ఎన్.రెడ్డి) (నవంబర్ 16, 1908 - నవంబర్ 8, 1977) తెలుగు సినిమా దర్శకుడు, నిర్మాత. 1975లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు పొందిన తొలి దక్షిణ భారతీయుడు. పద్మ భూషణ్ పురస్కార గ్రహీత. శ్రీకృష్ణదేవ రాయలంటే ఆరాధనాభావమున్న, ఆంధ్రాంగ్ల సాహిత్యాలను విస్తృతంగా అధ్యయనం చేసిన బి.ఎన్.రెడ్డి రాయలవారి మీద ఒక సినిమా తీయాలని సంకల్పించారు. బి.ఎన్. తమ తొలి సినిమా 'వందేమాతరం' షూటింగు కోసం హంపి ప్రాంతానికి వెళ్ళినప్పటి నుండి అందుకు తగిన కథ కోసం వెదుకుతూనే ఉన్నారు. ఇల్లస్ట్రేటెడ్ వీక్లీలో వచ్చిన ఒక కథ, బుచ్చిబాబు వ్రాసిన "రాయల కరుణ కృత్యం" నాటిక కలిపి దేవులపల్లి కృష్ణశాస్త్రి చేత "మల్లీశ్వరి" స్క్రిప్టుగా అభివృద్ధి చేశారు. అయితే బుచ్చిబాబు పేరు కథా రచయితగా సినిమాలో స్థానం కల్పించ లేదు.

వాహినీ వారి మల్లీశ్వరి. ఇది దేవులపల్లి వారి తొలి సినిమా. అయన పాటలు - మాటలు, ర'సాలూరు' రాజేశ్వర రావు కమ్మని బాణీలు, ఎన్.టి.ఆర్., భానుమతిల అద్భుత నటన, ఘంటసాల - భానుమతి గార్ల విలక్షణమైన గాన పటిమ అన్నీ కలబోసిన రాగేశ్వరి మల్లీశ్వరి. శ్రీ కృష్ణ దేవరాయలు పాలించే విజయ నగరానికి సమీపాన నివసించే పల్లెటూరి యువ ప్రేమికులు మల్లి, నాగరాజు. తెలియక వెటకారానికి, మారువేషంలో వున్న రాయలు, పెద్దనలతో రాణివాసం పల్లకి కోరి, తద్వారా ప్రేమికులు విడిపోయి, విరహ వేదన అనుభవిస్తారు. అలనాడు మహాకవి కాళిదాసు ప్రేమికుల సంకేతాలను 'మేఘ సందేశం' గా రచించగా, ఈ చిత్రంలో నాయికా నాయకుల నడుమ తొణికిసలాడే ప్రణయ స్పందనా తరంగాలను 'ఆకాశ వీధిలో హాయిగా' తేలియాడే మబ్బు తునకతో పంపారు కృష్ణ శాస్త్రి. అంతేకాదు ఈ మల్లీశ్వరి మేఘమాల నిజంగానే దేశదేశాలు తిరిగింది, చైనాతో సహా. సాలూరికి ఇష్టమైన చక్కని ఈ పాటను రాగ మాలిక గా భీంపలాస్, కీరవాణి, హంసానంది రాగాలలో కూర్చి ఘంటసాల, భానుమతి గార్లతో అందాల ఓ మేఘమాల పాట పాడించారు సాలూరు వారు.

నందమూరి తారక రామారావు, భానుమతి, సురభి కమలాబాయి, బేబీ మల్లిక, మాస్టర్ వెంకటరమణ, న్యాపతి రాఘవరావు, ఋష్యేంద్ర మణి, శ్రీవాత్సవ, కుమారి, వంగర, కమలాదేవి తదితరులు తమ పాత్రలలో ఒదిగి పోయారు. చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలన నేపథ్యంలో ఈ చిత్ర కథ నడుస్తుంది. అప్పటి రాజవిధానం ప్రకారం రాజాంతఃపురంలో పనిచేయడానికి ఇష్టపడిన యువతులను వారింటికి పల్లకీ పంపి, వారి కుటుంబానికి ధన కనక బహుమానాలు ఇచ్చి, రాజాస్థానానికి పిలిపించే వారు. కాని ఒకసారి అంతఃపురంలో చేరిన యువతులకు బయటి మగవారితో సంబంధాలు నిషిద్ధం. ఈ నియమాన్ని అతిక్రమించిన వారికి ఉరిశిక్ష వేసేవారు. చిత్రంలో పాటలు అన్నీ విశేషంగా జనాదరణ పొందాయి. లంబోదర లకుమికరా - పురందర దాసు కీర్తనబీ కోతీ బావకు పెళ్ళంట, కోవెల తోట విడిదంటబీ పిలచిన బిగువటరా ఔరౌరాబీ ఔనా! నిజమేనా! మరతునన్నా మరువలేను, ఉషా పరిణయం యక్షగానం- కమలాదేవి, భానుమతి పరుగులు తీయాలి, గిత్తలు ఉరకలు వేయాలిబీ మనసున మల్లెల మాలలూగెనేబీ ఆకాశ వీధిలో హాయిగా ఎగిరేవు, ఎన్నినాళ్ళకీ బతుకు పండెనో, ఎంత హాయి ఈ రేయి నిండెనో, ఝుం ఝుం ఝుం తుమ్మెదా తుమ్మెదా తదితర పాటలు చిరస్థాయిగా నిలిచిపోయాయి.

ఒక సంప్రదాయ గానం, మరొక పురందరదాసు కీర్తన (గణేశ ప్రార్థన) తప్పించి మిగిలినవన్నీ దేవులపల్లి కృష్ణశాస్త్రి రచనలే. స్త్రీలను ఆకర్షించేందుకు భక్తి పాటలను ఏదో విధంగా చొప్పించే రోజుల్లో ఈ సినిమాలో టైటిల్స్ శ్రీగణనాథం అనే గీతం తప్ప మిగతా పాటలన్నీ సినిమాకు ముఖ్య కథాంశమైన అనురాగం, ప్రణయం, రెండవ థీం అయిన విజయనగర వైభవం చుట్టూ ఉండేలా రూపొందించారు. మొత్తం పాటల స్వరకల్పనకు ఆరు నెలల కాలం పట్టింది.

సినిమాలో మల్లీశ్వరి నాగరాజు ముందు ప్రదర్శించిన నృత్య గానాలను మారువేషంలో చూసిన అల్లసాని పెద్దన ఆశువుగా ఆమెను మెచ్చుకుంటూ ఓ పద్యం చెప్పే సన్నివేశం ఉంది. అల్లసాని పెద్దన రాసినట్లుగా అల్లిక జిగిబిగితో రావాలన్న జాగ్రత్త వల్ల కృష్ణశాస్త్రితో 108 పద్యాలు రాయించుకుని అందులో ఒక్కటి ఎంపిక చేసుకున్నారు బి.ఎన్.రెడ్డి. మల్లీశ్వరి చలనచిత్రం ద్వారా చిత్రరంగానికి ప్రముఖ కవి, భావకవితోద్యమంలో ముఖ్యుడైన దేవులపల్లి కృష్ణశాస్త్రిని పరిచయం చేశారు. ఈ చిత్రాన్ని సర్వేపల్లి రాధాకృష్ణ చూశారు. ఆయన గమనించిన విషయం - చిత్రంలో మల్లి, నాగరాజులు, మారువేషంలో ఉన్న రాయలవారిని కలిసింది పెద్దవర్షం వచ్చిన కారణంగా. ఐతే రాయలవారు వీరితో మాట్లాడి తిరిగి వెళ్ళిపోయే సమయంలో గుర్రాల స్వారీ వల్ల ధూళి రేగుతుంది. ఇది ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు.

## జూరక్తదానం చేస్తున్నారా.. అయితే ఈ విషయాలు మీ కోసం?

మామూలుగా మనం అనేక సందర్భాల్లో రక్తదానం చేస్తూ ఉంటాము. అయితే రక్తదానం చేసే ముందు కొన్ని రకాల టెస్టులు కూడా చేస్తూ ఉంటారు. మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే రక్తదానం చేయడానికి వైద్యులు కూడా అంగీకరిస్తూ ఉంటారు.రక్తదానం చేయడం వల్ల మంచి మంచి ప్రయోజనాలు కూడా ఉన్నాయి. రక్తదానం చేయడం మంచిదే కానీ, రక్తదానం చేసే ముందు కొన్ని రకాల విషయాలను తప్పకుండా గుర్తుంచుకోవాలి. అవి ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. రక్తదానం చేసే ముందు ఐరన్ ఎక్కువగా ఉన్న ఫుడ్ తీసుకోవడం చాలా మంచిది. దీని వల్ల బాడీలో రక్త ఉత్పత్తి పెరుగుతుంది. మీరు రక్తదానం చేసినప్పుడు, మీలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దీంతో అనీమియా సమస్య ఉండదు. దీంతో పాటు విటమిన్ సి సప్లిమెంట్స్ తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే, విటమిన్ సి, మీరు తినే ఫుడ్ నుండి ఐరన్‌ని గ్రహించడంలో సాయపడుతుంది. కాబట్టి, రెండింటి కలయిక మీకు గొప్ప ప్రయోజనాలను అందిస్తుంది. మన శరీరం నాల్గవ వంతు నీరుతో నిండి ఉంటుంది. కాబట్టి, రక్తదానం చేసే ముందు, తర్వాత కూడా నీరు ఎక్కువగా తీసుకోవాలి. కనీసం అరలీటర్ నీరు త్రాగాలి. మీరు ఇంత కాలం రోజుకు రెండు లీటర్లు తాగితే.. రక్తదానం చేసే సమయంలో రెండున్నర లీటర్ల నీరు తాగాలి. అదేవిధంగా రక్తదానం చేసే ముందు రోజు బాగా నిద్రపోవాలి. దీని కారణంగా హృదయ స్పందన బాగుంటుంది. మీకు రక్తపోటు ఎక్కువగా ఉంటే మీరు రక్తదానం చేయలేకపోవచ్చు. అదేవిదంగా రక్తదానం చేసే ముందు మిమ్మల్ని టెస్ట్ చేస్తారు. మీరు చిరాకు పడకుండా ఉండాలంటే వదులుగా ఉన్న బట్టలు వేసుకోవాలి. ఎందుకంటే, కొందరిలో రక్తపోటు పెరుగుతుంది. మరికొందరికి భయం వల్ల గుండె వేగం పెరుగుతూ తగ్గుతుంటుంది. కాబట్టి, తేలికైన, వదులుగా ఉన్న బట్టలు వేసుకోవాలి. మీ చేతికి సూది ఇస్తారు. ఈ టైమ్‌లో ఇబ్బంది ఉండొద్దొంటే తేలికైన, వదులుగా ఉండే బట్టలు వేసుకోవడం మంచిది.. ఎలాంటి పరిస్థితిలో అయినా కూడా కూడిన కొవ్వుతో కూడిన ఆహారాన్ని తీసుకోవద్దు. దీంతో రక్త నమూనాలని పరీక్షించడం కష్టతరమవుతుంది. ఎందుకంటే, రక్తదానం చేశాక, రక్తం ఏదైనా ఇన్ఫెక్షన్ కోసం పరీక్షించబడుతుంది. మీరు కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారాల పరిమాణం పరీక్ష ఫలితాలలో తేడాని కలిగిస్తుంది. అలాగే రక్తదానం చేసేముందు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడుతుంది. ఏ కారణం చేతనైనా రక్తదానం చేశాక డీహైడ్రేషన్ అవ్వొద్దు. అందుకే రక్తదానం తర్వాత 3 రోజుల వరకు మద్యం తీసుకోకూడదు.

## పళ్ళు జివ్వుమంటున్నాయా.. ఈ చిట్కాలు పాటించాల్సిందే?



ఈ రోజుల్లో చిన్న పెద్ద అని తేడా లేకుండా చాలా మంది సెన్సిటివిటీ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. ఈ సెన్సిటివిటీ కారణంగా చల్లని పదార్థాలు,తీయని పదార్థాలు చివరికి వేడి పదార్థాలు తిన్నా కూడా పళ్ళు జివ్వుమంటూ ఉంటాయి. కొన్ని కొన్ని సార్లు ఈ నొప్పి తీవ్రం అయ్యి దవడలు వాడడం పండ్లు ఊడిపోవడం లాంటి సమస్యలు కూడా తలెత్తుతూ ఉంటాయి. కొన్ని సార్లు నొప్పి భరించలేనంతగా ఉంటుంది. ఈ బాధను తట్టుకోలేక ఎంతో ఇష్టమైన ఐస్‌క్రీమ్‌కు దూరంగా ఉంటుంటారు. పళ్ల సెన్సిటివిటీ కారణంగా హాయిగా ఏమీ తినలేరు, తాగలేరు. కొందరికి తీపి పదార్థాలు ఇష్టమైన సరే ఈ నొప్పి కారణంగా వాటికి దూరంగా ఉంటారు. అయితే ఈ సమస్యను కొన్ని వంటింటి చిట్కాలను ఉపయోగించి పరిష్కరించుకోవచ్చు.

సున్నితమైన దంతాల సమస్యను పరిష్కరించడానికి, ఉప్పు నీళ్లు బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇది దంత సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది. ఉప్పులో ఉండే క్రిమినాశక గుణాలు మంటను తగ్గించేందుకు తోడ్పడతాయి. పంటి నొప్పి నుంచి ఉపశమనం పొందడానికి రోజుకు రెండుసార్లు ఉప్పు నీటితో పుక్కిలించాలి. ఇది మీ నోటి ఆరోగ్యానికి అద్భుతమైన మౌత్ వాష్‌గా కూడా పనిచేస్తుంది. ఇందుకోసం ఒక గ్లాస్ వేడి నీటిలో 1/2 టీస్పూన్ ఉప్పు వేసి వీటిని నోటిలో వేసుకుని 30 సెకన్ల పాటు పుక్కిలించాలి. ఇలా చేయడం వల్ల ఆ సెన్సిటివిటీ సమస్య నుంచి పొందవచ్చు. అలాగే తేనెలో యాంటీ బాక్టీరియల్, యాంటీ సెప్టిక్ లక్షణాలు ఉంటాయి. ఇది దంత సమస్యలను పరిష్కరిస్తుంది. పంటి నొప్పి, మంటను తగ్గస్తుంది. వాపు నుంచి ఉపశమనం ఇస్తుంది. పంటి నొప్పి, పళ్ల సెన్సిటివిటీని తగ్గిస్తుంది. మీరు పళ్ల సెన్సిటివిటీతో బాధపడుతుంటే1 గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టేబుల్ స్పూన్ తేనె వేసి పుక్కిలించడం వల్ల అది పళ్లు జివ్వుమనడాన్ని తగ్గిస్తుంది. అదేవిధంగా ఒక టీస్పూన్ పసుపు, 1/2 టీస్పూన్ ఉప్పు, 1/2 టీస్పూన్ ఆవాల నూనె వేసి పేస్ట్‌లా చేసి ఈ పేస్ట్‌ను దంతాలు, చిగుళ్లపై రాస్తుండాలి. ఇలా తరచుగా చేయడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. చాలా మంది బరువు తగ్గాడానికి గ్రీన్ టీ తాగుతూ ఉంటారు. గ్రీన్ టీ పళ్ల సెన్సిటివిటీ తగ్గించడానికీ సహాయపడుతుంది. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నోటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గ్రీన్ టీని మౌత్ వాష్‌గా ఉపయోగించండి. రోజుకు రెండు సార్లు నోటిలో గ్రీన్ టీ వేసుకుని పుక్కిలించాలు ఇది దంతాలను బలోపేతం చేయడానికి, మంటను తగ్గించడానికి తోడ్పడుతుంది.

## బిల్లు ఆమోదం పై జాప్యానికి నిరసనగా ఇండోనేషియాలో ఇంటి పనివారి దీక్షలు

జకార్తా : ఇండోనేషియాలో ఇంటిపనివారలు తమకు రక్షణ కల్పించాలని కోరుతూ నిరాహార దీక్షకు దిగారు. జకార్తాలో పార్లమెంట్‌కు ఎదురుగా వేసిన శిబిరాల్లో దాదాపు 40మంది డొమెస్టిక్ వర్కర్స్ అలయన్స్‌కి చెందిన కార్యకర్తలు ఈ దీక్షలో పాల్గొన్నారు. ఇంటిపనివారల రక్షణకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడంలో జాప్యాన్ని వారు నిరసించారు. రాజధాని జకార్తాతో పాటూ ఇతర ప్రధాన నగరాల్లో సోమవారం నిరశనలు జరిగాయి. బిల్లు ఆమోదం పొందేవరకు ప్రతి రోజూ ఇలా నిరశన చేపడతామని డొమెస్టిక్ వర్కర్ల నేషనల్ అడ్వకసీ నెట్‌వర్క్‌కి చెందిన లీటా అంగ్రాయిని చెప్పారు. ప్రభుత్వం నుండి వారికెలాంటి రక్షణ వుండడం లేదని ఆమె విమర్శించారు. పనిమనుష్యుల రక్షణ బిల్లును తక్షణమే ఆమోదించి చట్టంగా మార్చాలని ఆమె పార్లమెంట్ సభ్యులను కోరారు. బిల్లు అమోదంలో జాప్యం జరిగిన కొద్దీ మరింతమంది వర్కర్లు తీవ్రమైన హింస, వివక్షలకు గురవుతారని ఆమె హెచ్చరించారు. ఇండోనేషియాలో డొమెస్టిక్ వర్కర్లు ఎదుర్కొంటున్న సవాళ్ళను ప్రతిబింబించేలా వారు గడియారాలు, నేప్‌కిన్స్, ఇతర పారిశుధ్య పరికరాలను ప్రదర్శించారు. హింస, అవమానాలు, వివక్ష, దూషణలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు 2014లో డొమెస్టిక్ వర్కర్స్ బిల్లును పార్లమెంట్ సభ్యులు ప్రతిపాదించారు. అప్పటి నుండి కనీసం మూడుసార్లు ఈ బిల్లును ప్రాధాన్యతా జాబితాలో నుండి తొలగిస్తూనే వస్తున్నారు.

## చైనా, వియత్నాం మధ్య చీలిక తెచ్చేందుకు అమెరికా కుతంత్రం

హనోయ్ : ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా పలుకుబడి పెరుగుతుండడంతో అమెరికా కొత్త ఎత్తు వేసింది. సోషలిస్టు దేశమైన వియత్నాంకు, చైనాకు మధ్య తంపులు పెట్టాలని అమెరికా చూస్తోంది. దీనిలో భాగంగానే బైడెన్ ఆకస్మికంగా వియత్నాం పర్యటనను ఏర్పాటుచేసుకున్నారు. చైనా, ఇతర సోషలిస్టు, ప్రగతిశీల దేశాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా జరుపుతున్న కొత్త ప్రచ్ఛన్న యుద్ధంలో భాగంగా, చైనా, వియత్నాంల మధ్య చీలిక తీసుకురావాలని వాషింగ్టన్‌లోని నేతలు భావిస్తున్నారు. చైనా, వియత్నాంలు సరిహద్దును పంచుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో చైనాను అన్ని వైపుల నుండి చుట్టుముట్టేందుకు గానూ వియత్నాంను తమ వ్యూహంలోకి చేర్చుకోవాలని అమెరికా కృత నిశ్చయంతో వున్నట్లు కనిపిస్తోంది. వియత్నాం పట్ల ఏళ్ళ తరబడి ఈ చీలిక విధానాన్ని అమెరికా అనుసరిస్తూ వస్తోంది. అయితే ఇప్పటివరకు ఈ విధానం పెద్దగా విజయం సాధించలేదు. ఈ నేపథ్యంలో అమెరికా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అమెరికాతో చైనా వ్యతిరేక ఒప్పందం కుదుర్చుకోవడమన్నది వియత్నాం విదేశాంగ విధాన మార్గదర్శక సూత్రాలకు పూర్తి విరుద్ధంగా వుంది. అన్ని దేశాలతో శాంతియుత సహజీవనం సాగిస్తూ, ఏ మిలటరీ కూటమితో ఘర్షణ పెట్టుకోకుండా, ఏ ఇతర దేశంపైనా హింసకు పాల్పడకుండా జీవించాలన్నది వియత్నాం లక్ష్యంగా వుంది. అయినా కానీ వియత్నాంను తనవైపునకు లాగాలని అమెరికా చాలా పట్టుగా వుంది. అయితే, ఆసియాలో బైడెన్ ప్రభుత్వం ఉద్రిక్తతలను రెచ్చగొడుతుండడంతో సహకారం, శాంతి పంథాను అనుసరించాలని చైనా, వియత్నాం ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ నెల 9, 10 తేదీల్లో వియత్నాం డిప్యూటీ విదేశాంగ మంత్రి, చైనా విదేశీ వ్యవహారాల ఉపమంత్రి సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. సమగ్ర వ్యూహాత్మక సహకార భాగస్వామ్యంగా ఇరు దేశాల మధ్య సంబంధాలను నిర్వచించారు.

## భారతదేశంలో అత్యధిక ముస్లింలు హిందూ మతం నుండి మారారు

జమ్ము : కశ్మీరీ పండిట్లపై కాంగ్రెస్ పార్టీ మాజీ నేత, డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ అధినేత గులాం నబీ ఆజాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత దేశంలో ఉన్న అత్యధిక ముస్లింలు హిందూ మతం నుంచి ఇస్లాం మతాన్ని స్వీకరించినవారేనని కామెంట్స్ చేశారు. ఇందుకు నిదర్శనంగా కశ్మీర్ లోయలోని కశ్మీర్ పండిట్‌లే అని ఆయన వ్యాఖ్యానించారు. ఇస్లాం మతం 1,500 ఏళ్ల క్రితమే ఉంది. అయితే హిందూ మతం ఇస్లాం మతం కంటే చాలా పురాతనమైనది అని ఆయన వెల్లడించారు. కశ్మీర్‌లోని ధోడా జిల్లాలో జరిగిన సమావేశంలో గులాం నబీ ఆజాద్ మీడియాతో మాట్లాడుతూ.. 'రాజకీయ మైలేజీ కోసం మతాన్ని అడ్డు పెట్టుకునేవారంతా బలహీనులే. ఇటీవల ఒక బీజేపీ నాయకుడు మాట్లాడుతూ భారత్‌లో ముస్లింలంతా బయట నుంచి వచ్చిన వారేనని అన్నారు. అయితే భారత్‌లో ముస్లింలెవరూ బయట నుంచి వచ్చినవారు కాదు. భారత్‌లో బయట నుండి వచ్చిన ముస్లింలు 10 నుంచి 20 శాతం మాత్రమే ఉంటారు. వారిలో కొంతమంది మొగల్ సైన్యంలో పనిచేశారు. మిగిలిన వారంతా హిందూ మతం నుండి వచ్చి ఇస్లాం మతాన్ని స్వీకరించిన వారే. దీనికి ఉదాహరణ కశ్మీర్లోనే చూడొచ్చు. 600 ఏళ్ల క్రితం కశ్మీర్లో ఉన్న ముస్లింలంతా.. కశ్మీరీ పండిట్లే. వారంతా హిందూ మతం నుంచి ఇస్లాం మతాన్ని స్వీకరించినవారే.' అని ఆజాద్ వెల్లడించారు.

## విశేష రాజకీయ అనుభవ శాలి

శంకర్ దయాళ్ శర్మ (ఆగస్టు 19, 1918ుడిసెంబర్ 26, 1999) ప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధులు, ఒక ప్రముఖ న్యాయవాది, రాజకీయవేత్త, అసాధారణమైన విద్యార్హతలు కలిగిన పండితులు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులలో ఆయన ఒకరు. ఆయన భారత క్రియాశీల రాజకీయాలలో విశేష అనుభవం కలిగి, ఎన్నో ఉన్నత స్థానాలను నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలలో మంత్రిగా, రాష్ట్ర కాంగ్రెస్, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా, రాష్ట్రాల గవర్నరుగా, దేశ ఉప రాష్ట్రపతిగా, సర్వోన్నత పదవి రాష్ట్రపతిగా విధులు నిర్వహించిన విశేష అనుభవ శాలి. 1940 లలో తమ రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.1940 వ దశకంలో శర్మ భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. అదే దశకంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరి చివరి వరకూ అదే పార్టీకి విధేయులుగా ఉన్నారు. 1942 లో జరిగిన చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమంలో, స్వదేశీ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనడం ప్రారంభించిన వెంటనే శంకర్ దయాళ్ శర్మ కాంగ్రెస్ జాతీయ కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన భారత దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాట కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారు. భోపాల్ నగరంలో 1918, ఆగస్టు 19న జన్మించిన శర్మ సెయింట్ జాన్ కళాశాల, ఆగ్రా కళాశాల, అలహాబాద్ విశ్వ విద్యాలయం, లక్నో విశ్వ విద్యాలయం, ఫిట్జ్ విలియం కళాశాల, కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయం, లింకన్స్ ఇన్, హార్వర్డ్ న్యాయ పాఠశాల మొదలైన అనేక విద్యా సంస్థల్లో విద్య నభ్యసించారు. శర్మ లక్నో విశ్వ విద్యాలయంలో 9 సంవత్సరాలు న్యాయ శాస్త్రాన్ని బోధించారు. తరువాత కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయంలో న్యాయ శాస్త్రాన్ని బోధించారు. శర్మ 1992 నుండి 1997 వరకు రాష్ట్రపతిగా, 1987 నుండి 1992 వరకు రామస్వామి వెంకటరామన్ రాష్ట్రపతిగా ఉన్నపుడు, ఉప రాష్ట్రపతిగా పనిచేసారు. అంతకు పూర్వం 1950 నుండి 1952 వరకు భోపాల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఉన్నారు.1952 లో అప్పటి భోపాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారి. 1956లో భోపాల్ మిగతా చిన్న రాష్ట్రాలతో కలిసి మధ్యప్రదేశ్ ఏర్పడేవరకూ ముఖ్యమంత్రిగా పనిచేశారు. విద్యా శాఖ, న్యాయ శాఖ మొదలైన అనేక శాఖల్లో కేంద్ర మంత్రిగా, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా పనిచేసారు.1960లలో ఇందిరా గాంధీ బలమైన మద్దతు దారుగా, ఆమె కాంగ్రెస్ పగ్గాలు చేపట్టడాన్ని సమర్థించారు. ఆమె ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో అనేక మంత్రి పదవులు నిర్వహించారు. 1972-74 మధ్యలో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు.1974-77 మధ్యలో కమ్యూనికేషన్ల శాఖా మంత్రిగా పనిచేశారు.1984 లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు . పంజాబ్‌లో ఎన్నికల తర్వాత, 1985 లో శర్మ పంజాబ్ గవర్నర్‌గా నియమితులయ్యారు.న్యాయవాద వృత్తిలో ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ సంఘం నుండి లివింగ్ లెజెండ్స్ ఆఫ్ ది లా అవార్డును అందుకున్నారు. ఆయన జీవిత చరమాంకంలో తీవ్ర అనారోగ్యానికి గురై, 1999 అక్టోబరు 9 న విపరీతమైన గుండెపోటుతో ఢిల్లీలో తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతిక కాయాన్ని విజయ్ ఘాట్ వద్ద ఖననం చేశారు.

## అమెరికా నుంచి తెలుగు విద్యార్థులు వెనక్కి!

అమెరికాలో చదువుకోవడం కోసం వెళ్లిన తెలుగు విద్యార్థులను అక్కడి ఇమి గ్రేషన్/భద్రతా అధికారులు ఎయిర్‌పోర్టు నుంచే తిప్పిపంపేశారు. ఎందుకు పంపేస్తున్నారనే దానిపై అధికారికంగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే.. బలవంతంగా విమానం ఎక్కించి వెనక్కి పంపారు. ఇలా అట్లాంటా, శాన్‌ఫ్రాన్సిస్కో, షికాగో ప్రాంతాల నుంచి 21 మందిని తిప్పిపంపినట్టు తెలిసింది. దాదాపు వారం రోజుల నుంచి ఇలా ఒకరిద్దరిని పంపేస్తున్నా..ఇప్పుడు ఒక్కరోజే 20 మందికిపైగా విద్యార్థులను వెనక్కి పంపడంతో విషయం బయటికి వచ్చిందని అమెరికాలోని తెలుగు సంఘాలు చెప్తున్నాయి. అయితే పత్రాలు, వివరాలన్నీ పరిశీలించాకే అమెరికా వీసా ఇస్తారని, అలాంటప్పుడు ఈ సమస్య ఎందుకొచ్చిందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. సదరు విద్యార్థుల పేర్లు, ఇతర వివరాలు ఇంకా బయటికి రాలేదు.పక్కాగా ఏర్పాట్లు చేసుకున్నా..: అమెరికాలో ఆగస్టులో విద్యా సంవత్సరం మొదలవుతుంది. దీనికి తగ్గట్టుగానే భారత విద్యార్థులు ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. అక్కడి వీసా నిబంధనలకు అనుగుణంగా అన్ని డాక్యుమెంట్లు సిద్ధం చేసుకుంటారు. ముందే టోఫెల్, జీఆర్‌ఈ వంటి పరీక్షలు రాస్తారు. వాటి మార్కుల ఆధారంగానే అక్కడి యూనివర్సిటీలలో సీట్లు వస్తాయి. తర్వాత అమెరికాలో చదువుకున్నన్ని రోజులు జీవించడానికి అవసరమయ్యే మేర సొమ్మును బ్యాంకు బ్యాలెన్స్‌గా చూపిస్తారు. ఇందుకోసం విద్యార్థులు కన్సల్టెన్సీల సహకారం తీసుకుంటున్నారు. ఇక్కడ ఇంజనీరింగ్ పూర్తయ్యాక ఏదో ఒక కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్టుగా అనుభవం సర్టిఫికెట్లు కూడా సమర్పిస్తున్నారు. ఈ వ్యవహారంలోనే మన విద్యార్థులు ఇబ్బందుల్లో పడుతున్నారని అమెరికాలోని తెలుగు అసోసియేషన్లు చెప్తున్నాయి.

## పాక్ తాత్కాలిక ప్రభుత్వంలో తీవ్రవాది భార్యకు చోటు

ఇస్లామాబాద్: పాకిస్తాన్ తాతకాలిక ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అన్వర్-ఉల్-హాక్ కకర్ తాత్కాలికంగా కేబినెట్ విస్తరించారు. కేబినెట్లో తీవ్రవాది యాసిన్ మాలిక్ సతీమణి మిశాల్ హుస్సేన్ మాలిక్ కు కూడా చోటు కల్పించడం పాకిస్తాన్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో షెబాజ్ షరీఫ్ తమ ప్రభుత్వాన్ని రద్దు చేశారు. అనంతరం ఆగస్టు 15న అన్వర్-ఉల్-హాక్ కకర్ ఆపద్ధర్మ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన నియమించిన కొత్త కేబినెట్ మంత్రుల జాబితాలో మానవ వనరుల శాఖ మంత్రిగా మిశాల్ హుస్సేన్ మాలిక్ ను నియమించినట్లు తెలిపారు.మిశాల్ భర్త జమ్మూ కశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ అధినేత యాసిన్ మాలిక్ తీవ్రవాదులకు నిధులను సమకూర్చిన కేసులో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ నెరసుడిగా నిర్ధారించగా కోర్టు అతడికి జీవితఖైదు విధించింది. ప్రస్తుతం యాసిన్ మాలిక్ శిక్షను అనుభవిస్తున్నాడు. మిశాల్ హుస్సేన్ మాలిక్ తోపాటు ఆర్థిక మంత్రిగా మాజీ సెంట్రల్ బ్యాంకు చీఫ్ షంషాద్ అఖ్తర్, అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రిగా సర్ఫరాజ్ బుగాటి నియమితులయ్యారు. వీరితోపాటు మొత్తం 16 మంది మంత్రులతో కూడిన పాకిస్తాన్ కేబినెట్ తో అధ్యక్షుడు ఆరిఫ్ అల్వి ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన వారిలో జలీల్ అబ్బాస్ జిలానీ, లెఫ్టినెంట్ జనరల్ (ఆర్) అన్వర్ అలీ హైదర్, ముర్తజా సోలంగి సమీ సయీద్, షాహిద్ అష్రఫ్ తరార్, అహ్మద్ ఇర్ఫాన్ అస్లాం, ముహమ్మద్ అలీ, గోహర్ ఎజాజ్, ఉమర్ సైఫ్, నదీమ్ జాన్, ఖలీల్ జార్జ్, అనీఖ్ అహ్మద్, జమాల్ షా, మదాద్ అలీ సింధీ ఉన్నారు. పాక్ తాత్కాలిక ప్రధానికి ముఖ్య సలహాదారులుగా ఎయిర్ మార్షల్(ఆర్) ఫర్హాట్ హుస్సేన్ ఖాన్, ఆహద్ ఖాన్ చీమా, వకార్ మసూద్ ఖాన్ ప్రమాణస్వీకారం చేశారు. పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ మఫ్తీ సోదరి, జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మఫ్తీ మహమ్మద్ సయీద్ కుమార్తె రుబైయా సయీద్ 1989, డిసెంబరు 8న కిడ్నాప్ కు గురవ్వగా ఆ కేసులో యాసిన్ మాలిక్ ను నిందితుడిగా గుర్తించారు. ఈ నేపథ్యంలోనే యాసిన్ మాలిక్ స్థాపించిన జమ్మూ కశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ ను 2019లో అధికారికంగా నిషేధించింది పాకిస్తాన్.

# సబ్ కా సాత్ సబ్ క సత్తేనాశ్



ఈ దేశంలో ఆదివాసీ హక్కులను నీరు గార్చిన పార్టీ, అటవీ హక్కుల చట్టాన్ని దారుణంగా దెబ్బతీసిన పార్టీ, రిజర్వేషన్లకు గండికొట్టిన పార్టీ, గుజరాత్‌లో ముస్లింలను ఊచకోత కోసిన పార్టీ, సుప్రీంకోర్టు తీర్పు అనే గంగా జలంతో మోడిని కడిగిన ముత్యంలా బయటికి తెచ్చుకున్న పార్టీ, లోగడ హిందూ సంప్రదాయాల్ని నెత్తికెత్తుకున్న ఓ ముస్లింని - (కలాంని) దేశాధ్యక్షుడిగా చేసిన పార్టీ... ఇప్పుడు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వెతికి వెతికి ఓ ఆదివాసీ మహిళను అధ్యక్ష పదవికి నిలబెట్టుకుంది. వీటన్నిటి వెనక ఉన్న కుట్రకోణాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. దేశాధ్యక్ష పదవికి ద్రౌపతి ముర్మును నిలబెట్టిన పార్టీ దేశ ప్రజలకు చాలా విషయాలు చెప్పదు. ఆదివాసీ మహిళ అని గొంతెత్తి చెప్పడమే గానీ, ఆమె కనీసం ఆదివాసీలకు ఏం చేసిందో చెప్పదు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, గవర్నర్‌గా పనిచేసిన ఆమె తన స్వంత ఊరికి కనీసం కరెంటు ఇప్పించలేదు. ఆమె అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన మరునాడు ఇక పరువు పోతుందని తొందరపడి ఒడిశాలోని మయూర్ భంజ్ జిల్లా కుసుం సమితిలోని ఆమె స్వగ్రామం ఉపరబెడ-లో విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు గోతులు తవ్వారు. స్వాతంత్ర్యం లభించిన డెబ్భై అయిదేండ్ల తర్వాతనా ఆ ఊరికి విద్యుత్ వెలుగులు అందేదీ? 2006 జనవరి 2న ఒడిశాలోని కలింగ్‌నగర్‌లో ఓ సంఘటన జరిగింది. అక్కడ టాటా స్టీల్ ప్లాంట్ కోసం ఆదివాసీల భూమిని లాక్కున్నారు. ఆదివాసీలు తిరగబడ్డారు. అక్కడ అప్పుడు అధికారంలో ఉన్న బీజేడీ-బీజేపీ సంయుక్త కూటమి ప్రభుత్వం పోలీసు కాల్పులు జరిపించింది. పదమూడు మంది గిరిజనులు తూటాలకు బలయ్యారు. ఆ ప్రభుత్వంలో ద్రౌపతి ముర్ము మంత్రిగా ఉండికూడా నోరు మెదపలేదు. ఇక ఈమె మోడీ భజన చేయడం తప్ప దేశ ప్రజల గూర్చి ఆలోచిస్తుందని ఎవరనుకుంటారూ?

ఒక పరిశోధకుడు చాలా కష్టపడి వైఫ్‌ని కంట్రోల్ చేసే రిమోట్ కనుగొన్నాడు. కానీ ఎవరికీ అమ్మలేకపోయాడు. కారణం ఏమిటంటే అమ్మడానికి ఆయనకు ఆయన గారి వైఫ్ పర్మిషన్ ఇవ్వలేదట! పాపం! ఆయనకు ఎంత లాసోకదా? అని అనుకున్నారు అంతా.. ఇటీవల ఒకాయన వరుసబెట్టి దేశంలోని సంస్థలన్నీ అమ్ముతున్నాడు. ఎందుకంటే ఆయనకు వైఫ్ పర్మిషన్ అక్కరలేదు. ముందుచూపుతో ఆయన భార్యను ముందుగానే ఎప్పుడో వదిలించుకున్నాడు. మిత్రోఁ అంటూ దేశవాసులకు నైతికత గూర్చి, ధర్మంగూర్చి ఇప్పుడు సుద్దులు కూడా చెపుతున్నాడు. నరేంద్ర మోడీ అనే స్కూలు విద్యార్థి వంద మీటర్ల పరుగుపందెంలో పాల్గొన్నాడట. అయితే కెమెరా అతనికి ఫస్ట్ ప్రయిజ్ ఇచ్చారట! ఆ అబ్బాయి ప్రధాని అయిన తర్వాత కూడా ప్రయిజులన్నీ కెమెరా వాళ్ళకే దక్కుతున్నాయట! - విచిత్రం? మోడీ తన అమ్మమ్మను గుర్తుచేసుకుంటూ ఆమె స్పానిష్ ఫ్లూతో 1920లో మరణించిందని చెప్పారు. దాని కిందనే మరో పేరాలో తన తల్లి 1923లో పుట్టిందని రాశారు. గణిత శాస్త్రంలో విశ్వగురువు అంటే ఇదేనా? - అని జనం ముక్కున వేలేసుకుంటున్నారు. బీజేపీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి 'మోడికి లెక్కలు రావు - ఆయనకు ఆర్థికరంగం గూర్చి ఏమీ తెలియదని' - అన్నది ఇందుకేనా? అని జనం ఆలోచనలో పడ్డారు.

"కొలనులో స్నానం చేస్తుండగా ఓ మొసలి పిల్లను చూశాను. దాన్ని ఇంటికి తీసుకువెళితే అమ్మ తిట్టింది. అందువల్ల వెంటనే వెళ్ళి దాన్ని కొలనులో విడిచి వచ్చాను" అని భారత ప్రధాని మోడి 2019లో ఒక టీవీ కార్యక్రమంలో చెప్పుకున్నారు. అదొక గొప్ప సాహసవంతమైన కార్యక్రమంగా కొన్ని ప్రయివేటు పాఠశాలల్లోని ఒకటవ తరగతికి పాఠ్యాంశంగా పొందుపరిచారు. ఆయన స్థాయి ఆ మాత్రమే కాబట్టి, ఆ పాఠం ఆ క్లాసుకే ఉండటం న్యాయం అని అనుకున్నారేమో? పెద్ద తరగతికి ఆ పాఠం పెడితే - 'అందులో సాహసమేముందని' విద్యార్థులు ప్రశ్నలు కురిపిస్తారేమోనని జంకినట్టున్నారు! అయినా గుజరాత్‌లో తను బాల్యంలో చారు అమ్మానని చెప్పుకున్న రైల్వేస్టేషన్ వివరాల కోసం పత్రికలవాళ్ళు వెతికితే తెలిసిందేమంటే, ఆయన చారు అమ్మానని చెప్పుకున్న కాలంలో అక్కడ రైల్వేస్టేషనే లేదని! లేని స్టేషన్‌లో చారు ఎలా అమ్మారూ? ఈ విషయాన్ని ఒక హిందీ కవి పాటగా రాసి ప్రచారం చేశాడు. "చారు బేచ్‌దో / రేల్ బేచ్‌దో / తేల్ బేచ్‌దో / జహాజ్ బేచ్‌దో / కొయీ సవాల్ కరే / ఉసే జైల్ బేజ్‌దో!!

హొంమత్రి అమిత్‌షా తెలంగాణలో పర్యటిస్తూ అల్లూరి సీతారామరాజు హైదరాబాద్ నిజాంకు వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. మతి స్థిమితం కోల్పోయిన వారి మాటల్లాగా ఉన్నాయేమిటీ? మన మంత్రుల ఉపన్యాసాలూ? - అని జనం లోలోన పిసుక్కుని ఛస్తున్నారు. ఈ దేశంలో నాసిరుద్దీన్ షా ముస్లిం. అమిత్ షా హిందూ. స్మృతి ఇరానీ హిందు, సోనియా గాంధీ ఇటాలియన్? ఈ దేశంలో ఏదైనా సాధ్యమే!

ఒకానొకప్పుడు జర్మనీలో ఒక ప్రముఖ కవిని అరెస్ట్ చేశారు. అప్పుడు అతని ఐదేండ్ల కూతురు తల్లిని ఇలా అడిగింది... "అమ్మా! నాన్నను పోలీసులు ఎందుకు తీసుకుపోతున్నారూ?" అని. అందుకు తల్లి అంది కదా "మీ నాన్న హిట్లర్‌ని విమర్శిస్తూ కవిత్వం రాశారు - అందుకని!" "అదేమిటీ? హిట్లర్ కూడా నాన్నను విమర్శిస్తూ ఓ కవిత రాయొచ్చు కదా?" అంది కూతరు అమాయకంగా. "ఆయనకు అంత తెలివే ఉంటే, ఇంక చెప్పేదేముందీ? చదువూ విజ్ఞత లేని మూరు?లే రక్తపాతం సృష్టిస్తారు. ప్రశ్నించే వారిని అరెస్ట్ చేస్తారు. ఒక్కోసారి చంపేస్తారు కూడా!" - అని చెప్పింది. (గమనిక: ఇది కేవలం జర్మనీకి, హిట్లర్‌కు సంబంధించిన విషయం. ఎవరైనా దీన్ని భారతదేశానికి అన్వయించుకుని చూస్తే... బాధ్యత వారిదే అవుతుందని మనవి!) అగ్నిపథ్‌ని నిరసిస్తూ దేశంలోని యువత పలు రాష్ట్రాల్లో నిరసనకు దిగి, జరిపిన విధ్వంసాన్ని దృష్టిలో ఉంచుకుని ఎవరో సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. అది ఇలా ఉంది... దేశ ప్రధాని దేశ ప్రజలకు నమస్కరిస్తూ- "దయచేసి ప్రభుత్వ ఆస్తులకు నిప్పుపెట్టకండి! నాకు అమ్మడానికి ఇబ్బందవుతుంది" - అని! ఆయన దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లుగా ఉంది. అందులో వ్యంగ్యం ఉన్నా... వాస్తవం కూడా ఉంది కాబట్టి జనం హర్షించారు! దేశంలో దొంగనోట్లు పెరిగాయి. ఆర్.బి.ఐ. తాజాగా విడుదల చేసిన నివేదిక కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అయ్యింది. ప్రధానికి తలెత్తుకోలేని స్థితి తెచ్చింది. 500ఫేక్ నోట్లు చలామణిలో 101శాతం పెరిగాయి. 2000 ఫేక్ నోట్లు 54శాతం పెరిగాయి. రూ.50-100 తప్ప మిగిలిన నోట్లలో నకిలీలు (దొంగనోట్లు) విపరీతంగా పెరిగినట్టు స్వయంగా రిజర్వ్ బ్యాంక్ నివేదిక ఇచ్చింది. ఈ 2022లో అన్ని డినామినేషన్స్ కలిపి దేశంలో 31,05,721 కోట్ల విలువ గల కరెన్సీ నోట్లు చలామణిలోకొచ్చాయి. ఇలాంటి అంశాల మీద మన్ కి బాత్ - వినిపించదేమీ? చోద్యం?

బీజేపీ అధికార ప్రతినిధి నూపుర్ శర్మ, మరో సభ్యుడు నవీన్ కుమార్ జిందాల్ మహ్మద్ ప్రవక్తపై వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేశారు. ఫలితంగా అరబ్ దేశాలు మండిపడ్డాయి. భారతీయ ఉత్పత్తులను తమ దేశాలలో నిషేధించినంత పని చేసాయి. భారత ప్రధాని ఫొటోలు అక్కడి చెత్తకుండీలపై అతికించి పెద్ద ఎత్తున నిరసనలు తెలిపాయి. ఈ రకంగా దేశ 'గౌరవాన్ని' ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తం చేసింది? దేవుణ్ణి, మతాల్ని, అంధ విశ్వాసాల్ని వదిలించుకునే స్థాయి ఈ ప్రభుత్వానికి ఎలాగూ లేదు. కనీసం పరమత సహనమైనా ఉండాలి కదా? భారతదేశంలో ఇస్లాం కత్తి ద్వారా వ్యాపించిందని, బలవంతంగా ఆ రోజుల్లో మత మార్పిడిలు జరిగాయని ఆరెస్సెస్-బీజేపీ వంటి సంస్థలు ఊరికే వాదిస్తుంటాయి. కానీ, వారి వాదనలో పసలేదు. చరిత్ర తెలిసిన వారు ఈ విషయం అంగీకరించరు. స్వామి వివేకానంద కూడా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఆయనే స్వయంగా ఒక చోట ఇలా రాశారు... "భారతీయులు (హిందువులు) ఖడ్గ భయంతో మహ్మదీయులుగా మారారు - అని అనడంలో యదార్థం లేదు - అది అవాస్తవం!" అని రాశారు.

"ఒకవైపు హిందూ మతాచార్యుల కఠిన నిబంధనల వల్ల, మరొక వైపు జమీందారుల అణచివేత, హింసాత్మక చర్యల వల్ల కొందరు హిందువులు ఇస్లాం స్వీకరించారు. అంతేకానీ, ముస్లిం రాజులు మెడమీద కత్తిపెట్టి మతమార్పిడులు జరిపించలేదు. వివేకానందుడు ఈ విషయం ఒక లేఖలో ప్రస్తావించాడు. అలాగే మరోసారి, మరో శిష్యుడికి రాసిన ఉత్తరంలో ఇలా రాశాడు... "నాయనా!ఏ మనిషి గానీ, ఇతరులను ద్వేషిస్తూ మనుగడ సాగించలేడు. అదే విధంగా ఏ జాతైనా ఇతరులను ద్వేషిస్తూ బతకలేదు. ఏనాడైతే మన వాళ్ళ (వైదికులు) "మ్లేచ్ఛ" అనే శబ్దాన్ని సృష్టించారో, ఇతరులతో రాకపోకలు విరమించారో - అప్పటి నుండే భారతదేశానికి దౌర్భాగ్యం దాపురించింది. ఆ ద్వేషాన్ని నిర్మూలించడానికి అందరూ జాగృతం కావాలి! ఏకీకృతం కావాలి!! (వివేకానంద లేఖావళి పేజి:158-159) "దేశమంటే సామాన్యులు! సామాన్యుల విద్య, వికాసాలపైన, సాంస్కృతిక పునరుజ్జీవనం పైన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ప్రజాచైతన్యం ద్వారానే ప్రజాస్వామ్యం బలపడుతుంది" గ్రుండ్ విగ్, (ఫోక్ స్కూల్ రూపకర్త: డెన్మార్క్). చివరకు మనం తెలుసుకోవల్సిన సారాంశం ఏమిటంటే... మనుషుల్ని చంపి, మతాన్ని బతికిస్తామనే రోజులు చచ్చిపోవాలి. మతాన్ని నాశనం చేసి, మానవత్వాన్ని నిలబెడదామనే రోజులు వికసించాలి! అప్పుడు గానీ, ఈ భూమి మీద మనిషి ప్రశాంతంగా బతకలేడు.

# రద్దయిన ఇజ్రాయిల్ పార్లమెంట్

జెరూసలేం : ఇజ్రాయిల్ పార్లమెంట్ రద్దయింది. దీంతో నాలుగేండ్ల కన్నా తక్కువ కాలంలోనే ఐదోసారి ఎన్నికలకు రంగం సిద్ధమైంది. పార్లమెంట్‌ను రద్దు చేసేందుకు అనుకూ లంగా గురువారం పార్లమెంట్ సభ్యులు ఓటు వేశారు. అర్ధరాత్రి దాటిన తర్వాత శుక్రవారం దేశ తాత్కాలిక ప్రధానిగా విదేశాంగ మంత్రి యాపిర్ లపిడ్ బాధ్యతలు చేపడతారు. ఇజ్రాయిల్‌లో 12 ఏండ్ల సుదీర్ఘ పాలన అనంతరం బెంజామిన్ నెతన్యాహును గద్దె దించుతూ నఫ్తాలి బెన్నెట్ సంకీర్ణం అధికారంలోకి వచ్చింది. ఇజ్రాయిల్ వ్యాప్తంగా ఎనిమిది పార్టీలు ఒకేతాటి పైకి వచ్చి ఉమ్మడి ప్రాతిపదికగా ఆనాడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఏడాది కాలం పూర్తయిందో లేదో ఆ సంకీర్ణం కూలిపోయింది. ఈ నేపథ్యంలో తాత్కాలిక ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ ఎన్నికలు నవంబరు 1న నిర్వహించనున్నారు. నెతన్యాహు అవి నీతి ఆరోప ణలను ఎదుర్కొంటున్న ప్పటికీ ఈసారి ఎన్నికల్లో నెతన్యాహుకు, ఆయన మిత్రులకు ఎక్కువ సీట్లులభించే అవకా శాలు వున్నాయని మీడియా నిర్వహించిన ఒపీనియన్ పోల్స్‌లో వెల్లడైంది.
అయితే తాను తప్పేమీ చేయలేదని నెతన్యాహు పేర్కొంటున్నారు.

# నాటోలో ఫిన్లాండ్, స్వీడన్ చేరికపై మాకేం సమస్య లేదు

మాస్కో : నాటోలో ఫిన్లాండ్, స్వీడన్ దేశాలు చేరితే రష్యాకు ఎలాంటి ఇబ్బంది లేదని, అయితే మిలిటరీ బృందాలు, సైనిక మౌలిక సదుపాయాలను అక్కడ మోహరించినట్టయితే మాత్రం మేం తగురీతిలో స్పందిస్తామని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. తుర్క్‌మెనిస్థాన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈమేరకు వ్యాఖ్యానించారు.

ఉక్రెయిన్ మాదిరి ఆ రెండు దేశాలతో తమకెలాంటి ప్రాదేశిక విభేదాలు లేవన్నారు. ప్రస్తుతం మా మధ్య అంతా బాగానే ఉంది. కానీ ఇకముందు కొన్ని ఉద్రిక్తతలు ఉండొచ్చు. మాకు ముప్పు ఉంటే అవి అనివార్యం అని చెప్పారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య పరిణామాల నేపథ్యంలో స్వీడన్, ఫిన్లాండ్‌లు నాటో కూటమిలో

చేరేందుకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమం లోనే బుధవారం స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో జరిగిన నాటో సదస్సులో వాటి సభ్యత్వం కోసం అధికారిక ప్రక్రియను ప్రారంభించారు. ఇప్పటివరకు ఈ రెండు దేశాల చేరికపై అభ్యంతరం చెబుతూ వచ్చిన తుర్కియే (టర్కీ) సైతం ఎట్టకేలకు తన అంగీకారాన్ని తెలిపింది. రష్యా మొదటి నుంచి విమర్శిస్తూ వచ్చింది. ఈ వ్యవహారాన్ని అంతర్జాతీయ భద్రతను అస్థిర పరిచే అంశంగా పేర్కొంది.

# మెక్సికోలో మరో జర్నలిస్టు హత్య

మెక్సికో: మెక్సికోలోని ఈశాన్య రాష్ట్రం తమౌలిపాస్ రాష్ట్రంలో బుధవారం ఒక జర్నలిస్టును కాల్చి చంపారు. మరణించిన జర్నలిస్టును స్థానిక వార్తాపత్రిక ఎక్స్‌ప్రెసోలో పనిచేస్తున్న డె లా క్రూజ్ (47)గా గుర్తించారు. ఈ ఘటనతో మెక్సికోలో ఈ ఏడాదిలో ఇప్పటికి వరకూ 12 మంది జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. ఇటీవల 13 ఏండ్లలో ఒక ఏడాదిలో ఇంతమంది జర్నలిస్టులు హత్యకు గురికావడం ఇదే మొదటిసారి. సియుడాడ్ విక్టోరియా నగరంలోని తన ఇంటి నుంచి బయటకు వస్తున్న సమయంలో జర్నలిస్టు డి లా క్రూజ్‌ను హత్య చేశారు. ఈ దాడిలో అతని 23 ఏండ్ల కుమార్తె, భార్య కూడా తీవ్రంగా గాయపడినట్టు అధికారులు చెప్పారు. నీటి సమస్య వంటి స్థానిక, గ్రామీణ అంశాలపై డె లా క్రూజ్ తరుచుగా కథనాలు రాస్తుంటారు. అలాగే రాజకీయ నాయకుల అవినీతి గురించి కూడా సోషల్ మీడియాలో విమర్శలు చేస్తారు. తమౌలిపాస్ రాష్ట్రం రాజధాని సియుడాడ్ విక్టోరియాలో ఎక్స్‌ప్రెసో వార్తా పత్రిక ప్రచురిస్తారు. ఈ రాష్ట్రంలో వ్యవస్థీకృత నేరాలు, మాదక ద్రవ్యాల నేరాలు ఎక్కువగా జరుగుతుంటాయి. ఎక్స్‌ప్రెసో వార్తా పత్రికపై తరుచు దాడులు జరుగుతుంటాయి. 2012లో కార్యాలయం వెలుపలో కార్ బాంబ్‌తో దాడి జరిగింది. 2018లో నగరంలో జరుగుతున్న హింస గురించి వార్తలు రాయవద్దని హెచ్చరిస్తూ ఎక్స్‌ప్రెసో భవనం వెలుపల ఒక మనిషి తల ఉంచారు. 2018లో పత్రిక రిపోర్టర్ హెక్టర్ గొంజాలెజ్‌ను కొట్టి చంపారు. కాగా, మరోవైపు మీడియా ఉద్యోగులకు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన దేశాల్లో మెక్సికో ఒకటి. ఈ దేశంలో 2000 నుంచి ఇప్పటి వరకూ 150 మంది జర్నలిస్టులు హత్యకు గురయ్యారు.

# ఫిలిప్పీన్స్ అధ్యక్షుడిగా ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్ ప్రమాణ స్వీకారం

మనీలా : ఫిలిప్పీన్స్ అధ్యక్షుడిగా ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. దేశ అత్యున్నత పదవిలో కొడుకును కూర్చోబెట్టడానికి దశాబ్దాల తరబడి తండ్రి చేసిన ప్రయత్నాలు దీంతో పూర్తయ్యాయి. ఫెర్డినాండ్ మార్కోస్ సీనియర్ పాలనను మానవ హక్కుల దుర్వినియోగం, అవినీతితో నిండిన చీకటి అధ్యాయంగా రాజకీయ విమర్శకులు పేర్కొంటారు. ప్రమాణ స్వీకారం అనంతరం అటువంటి తన తండ్రి పాలనను ప్రశంసిస్తూ జూనియర్ మాట్లాడారు. గత నెల్లో జరిగిన ఎన్నికల్లో మార్కోస్ జూనియర్ (64) సాధించారు. వందలాదిమంది స్థానిక, విదేశీ ప్రతినిధుల సమక్షంలో మనీలాలో నేషనల్ మ్యూజియం వద్ద జరిగిన బహిరంగ కార్యక్రమంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. వ

# ఆద్యంతం వినోదభరితం

'భీమదేవరపల్లి బ్రాంచి' పూర్తి ఆర్గానిక్ గ్రామీణ జీవన చిత్రం. రెండు గంటల పాటు ప్రేక్షకుడిని నవ్వించడమే లక్ష్యంగా తెరకెక్కుతున్న సహజ చిత్రమిది.క మారుమూల గ్రామంలో జరిగిన సంఘటన దేశ వ్యాప్తంగా సెన్సేషనల్ అయ్యింది. ఆ హాట్ టాపిక్ ఆధారంగా ఈ సినిమాను నెరోలిజం జోనర్లో మేకింగ్ చేస్తున్నారు. ఈ జోనర్‌లో వస్తున్న మొదటి తెలుగు సినిమా ఇదే కావడం విశేషం. గత ఇరవై రోజులుగా కరీంనగర్ జిల్లాలోని మల్లాపూర్ గ్రామం, దాని పరిసర ప్రాంతాల్లో ఏకధాటిగా రెండవ షెడ్యూల్ చిత్రీకరణ జరుగుతోంది. సుధాకర్ రెడ్డి, కీర్తి లత, అభిరామ్, రూప, అంజి బాబు, రాజవ్వ తదితరులు నటిస్తున్నారు. ఏబి సినిమాస్, నిహాల్ ప్రొడక్షన్స్ పతాకాలపై రూపొందుతున్న ఈ చిత్రానికి 'మీ శ్రేయోభిలాషి' చిత్రంతో రచయితగా ఎన్నో అవార్డులు అందుకున్న రమేశ్ చెప్పాల కథ,మాటలు అందించడంతోపాటు దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రానికి నిర్మాత : బత్తిని కీర్తిలత గౌడ్, సహ నిర్మాత: రాజా నరేందర్ చెట్లపెల్లి, కెమెరా: చిట్టిబాబు, సంగీతం: చరణ్ అర్జున్, సాహిత్యం:సుద్దాల అశోక్ తేజ, ఎడిటర్: బొంతుల నాగేశ్వర్ రెడ్డి.

# 100వ సినిమా కోసం రాఘవేంద్రరావు

టాలీవుడ్ కింగ్ నాగార్జున త్వరలో 100 సినిమాలు పూర్తి చేసుకోబోతున్నారు. అందులో నాగార్జున గెస్ట్ రోల్స్ చేసిన సినిమాలు తీసేస్తే మాత్రం ఆ నంబర్ ని అందుకోవడానికి మరింత సమయం పడుతుంది. అయితే కొన్నాళ్ళ క్రితం 100వ సినిమా చేయడానికి ఇంకా చాలా సమయం ఉందని చెప్పుకొచ్చారు నాగ్. తాజాగా నాగార్జున వందవ సినిమా గురించిన కొన్ని ఆసక్తికరమైన వార్తలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ప్రస్తుతం నాగార్జున ప్రవీణ్ సత్తార్ డైరెక్షన్లో "ది ఘోస్ట్" అనే సినిమాతో బిజీ గా ఉన్నారు. ఈ సినిమా నాగార్జున కరియర్లో 99వ సినిమా కాబోతోంది.అయితే ఈ సినిమా తర్వాత నాగార్జున తన 100వ సినిమాని దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో చేయబోతున్నారు అంటూ ఈ మధ్య వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాఘవేంద్రరావు దర్శకత్వంలో నాగార్జున అన్నమయ్య, శ్రీరామదాసు వంటి బ్లాక్ బస్టర్ సినిమాలలో నటించారు. ఈ నేపథ్యంలోనే తన సినిమాని కూడా రాఘవేంద్రరావు దర్శకత్వంలో చేస్తే బాగుంటుందని నాగార్జున అనుకుంటున్నారట. ఇక గత కొంతకాలంగా నాగార్జునా డిజాస్టర్ లతో సతమతమవుతున్న సంగతి తెలిసింది. ఈ నేపథ్యంలోనే నాగ్ తన వందవ సినిమాతో మంచి హిట్ ని అందించే బాధ్యత రాఘవేంద్రరావుకి ఇవ్వబోతున్నారని సమాచారం.

# ఒకే ఏడాది మూడు సినిమాలను రిలీజ్ చేయనున్న శింబు

తమిళ స్టార్ శింబు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 'మన్మథ', 'వల్లభ' వంటి సినిమాలతో తెలుగులోనూ మంచి క్రేజ్ ఏర్పరచుకున్నాడు. ఇటీవలే 'మానాడు' సినిమాతో సూపర్ హిట్‌ను సాధించాడు. గత కొంత కాలం నుంచి వరుస ఫ్లాప్‌లు వెంటబడుతున్న సమయంలో శింబుకు మానాడు మంచి కంబ్యాక్ ఇచ్చింది. ప్రస్తుతం ఈయన చేతిలో నాలుగు సినిమాలున్నాయి. అందులో రెండు షూటింగ్‌లు పూర్తి చేసుకోగా ఒకటి షూటింగ్ దశలో ఉంది. ఇంకొకటి ప్రీ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. ఇదిలా ఉంటే శింబు ఈ ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయడానికి సిద్ధమయ్యాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక స్టార్ హీరో ఏడాదిలో ఒక్క సినిమా విడుదల చేయడమే కష్టంగా ఉంది. అలాంటిది శింబు ఈ ఏడాది ఏకంగా మూడు సినిమాలతో సందడి చేయనున్నాడు. శింబు స్పెషల్ అప్పియరెన్స్‌గా నటించిన మాహా ఈ నెల 22న విడుదల కానుంది. హన్సిక మొత్వానీ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రాన్ని యూఆర్ జమీల్ దర్శకత్వం వహించాడు. ఇక గౌతమ్ వాసుదేవమీనన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'వెందు తానింధాతు కాదు' చిత్రం సెప్టెంబర్ 15న విడుదల కానున్నట్లు మేకర్స్ గతంలోనే ప్రకటించారు. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంపై కోలీవుడ్ ప్రేక్షకులలో భారీ అంచనాలే ఉన్నాయి. తాజాగా ఈయన నటిస్తున్న లేటెస్ట్ చిత్రం పతువాతల విడుదల తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 14న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఎన్. కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఏఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే చిత్రం నుండి విడుదలైన పోస్టర్‌లకు ప్రేక్షకుల నుండి విశేష స్పందన వచ్చింది. వీటితో పాటుగా కరోనా కుమార్ అనే కామెడీ ఎంటర్టైనర్ చిత్రంలో నటించబోతున్నాడు. ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటుంది..

# మీరు ఏమైన కొనిస్తున్నారా, మేం ఏం వేసుకుంటే మీకెందుకు..

క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరైన అందమైన నటి సురేఖా వాణి. ఆ మధ్య కాలంలో సురేఖా వాణి సినిమా లేదంటే అతిశయోక్తి కాదు. దాదాపు ప్రతి సినిమాలో ఏదో ఒక పాత్రలో కనిపించి మెప్పించేది. ఇటీవల కాస్త ఆఫర్స్ తగ్గడంతో కూతురితో కలిసి నానా రచ్చ చేస్తుంది. ముఖ్యంగా పొట్టి దుస్తులలో వీరు చేస్తున్న హంగామాని చూసి కొందరు నెటిజన్స్ ట్రోల్స్ చేస్తున్నారు. సురేఖ వాణి సుప్రీత లు చూడ్డానికి తల్లి కూతుళ్లలా కాకుండా ఫ్రెండ్స్ లా ఉంటారు. వయస్సులో కూడా డిఫరెన్స్ కనిపించదు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వీరిద్దరూ వీడియోలకు స్టెప్పులు వేస్తుంటారు. అంతే కాదు.. విదేశాలకు వెళ్ళి మరీ ఎంజాయ్ చేయడం.. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో పంచుకోవడం వీరికి కామన్ గా మారింది. గోవా బ్యాంకాక్ వెళ్లి ఎంజాయ్ చేస్తుంటారుఈ సెలబ్రిటీ తల్లీకూతుర్లు. అయితే ఈ విషయంలో చాలా సార్లు ట్రోల్స్ కు గురయ్యారు వీరు. కొంతమంది నెటిజన్లు వీరిపై నెగిటివ్ కామెంట్స్ చేశారు. భర్త చనిపోయిన బాధ కూడా సురేఖవాణికి లేదని ఎంజాయ్ చేస్తుందంటూ రకరకాలు గా విమర్షలు గుప్పించారు. అంతే కాకుండా తల్లికూతుళ్ల డ్రెస్ సెన్స్ పై కూడా ఎన్నో నెగిటివ్ కామెంట్స్ సోషల్ మీడియాలో దర్శనం ఇచ్చాయి. ఇక వాటన్నింటికీ.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సుప్రీత ఘాటుగా సమాధానం ఇచ్చారు.మా బట్టలు మా ఇష్టం .. మీ డబ్బులతో మీరు ఏమైనా కొని ఇస్తున్నారా..? లేక మీ నుంచి మేమేమన్నా ఆశిస్తున్నామా..? అడుగుతున్నామా..? మీ పని మీరు చూసుకోక.. మా గురించి మీకెందుకు అంటూ నెటిజన్లపై విరుచుకుపడింది సురేఖావాణి కూతురు సుప్రీత. తన తల్లితో పాటు తన డ్రెస్ సెన్స్ గురించి మాట్లాడిన వారి నోరు మూయించింది.

# కొలంబియా ఆర్థిక మంత్రిగా ఎక్లాక్ మాజీ కార్యదర్శి ఆంటానియో

బొగొటా : కొలంబియా ప్రజా జీవితంలో, అంతర్జాతీయ సంస్థల్లో విశేష అనుభవం గడించిన, ప్రతిష్టాత్మక ఆర్థికవేత్త జోస్ అంటానియో ఒకేంపోను దేశ ఆర్థిక మంత్రిగా నియమించనున్నట్లు అధ్యక్షుడిగా ఎన్నికైన గుస్తావో పెట్రో ప్రకటించారు. ప్రస్తుతం ఆయన కొలంబియా యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా చేస్తున్నారు. ఉత్పాదకతతో కూడిన జీవన ఆర్థిక వ్యవస్థను జోస్ అంటానియో నిర్మిస్తారని పెట్రో ట్వీట్ చేశారు. నోట్రే డేమ్ యూనివర్శిటీలో చదువు పూర్తయిన అనంతరం 1993లో వ్యవసాయ మంత్రిగా ప్రజా జీవితాన్ని ఆరంభించారు. ఆ తర్వాత 1998 నుండి 2003 వరకు లాటిన్ అమెరికా, కరేబియా దేశాల ఆర్థిక కమిషన్ (ఎక్లాక్) కార్యదర్శిగా పనిచేశారు. 2007 వరకు ఐక్యరాజ్య సమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల డిప్యూటీ సెక్రటరీగా వున్నారు. ఇటీవలి కాలంలో కొలంబియా సెంట్రల్ బ్యాంక్ కో డైరెక్టర్‌గా వున్నారు.

# సముద్రంలో బోటు బోల్తా..

డాకర్ : ఆఫ్రికా దేశం సెనెగల్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. వలసదారులతో ఐరోపాకు వెళుతున్న బోటు దక్షిణ కాసామాన్స్ ప్రాంతంలోని కఫౌంటైన్ సమీపంలో సముద్రంలో బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో 13 మంది మఅతి చెందినట్టు రెడ్ క్రాస్ అధికారులు వెల్లడించారు. సోమవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుందని తెలిపారు. ఈ బోటులో మంటలు వ్యాపించడం వల్లే బోల్తా పడి ఈ దుర్ఘటన జరిగినట్టు స్థానిక వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. సిబ్బంది మాట్లాడుతూ ... ప్రమాద సమయంలో బోటులో దాదాపు 150 మందికి పైగా ఉన్నారని, వీరిలో 91మందిని కాపాడామని తెలిపారు. మరో 40మందికి పైగా గల్లంతయ్యారని, సహాయక చర్యలు చేపట్టామని చెప్పారు. గల్లంతయినవారి ఆచూకీ కోసం తామంతా గాలిస్తున్నామన్నారు. అసలు ఈ దుర్ఘటనకు దారితీసిన కారణాలేంటి ? ఈ బోటుకు, మైగ్రేషన్ ఆపరేషన్‌కు ఇన్‌ఛార్జి ఎవరు ? అనే అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

# సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తాం...

## రాష్ట్ర కార్మిక, ఉపా ధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద :

మంచిర్యాల మే 13, సత్యం స్టాఫ్ రిపోర్టర్ ( ఇంద్రప్రభ న్యూస్ ) : ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో టామ్ కామ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, టామ్ కామ్ సంస్థ మేనేజర్ అనిల్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సరైన విద్య, నైపుణ్యత కలిగిన వారికి విదేశాలలో మంచి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, సరైన అర్హత కలిగిన వారికి ఆయా దేశాల భాష నేర్పించి ఉపాధి కల్పించడంలో టామ్ కామ్ సంస్థ మంచి పని చేస్తుందని తెలిపారు. జర్మనీ, జపాన్, ఇజ్రాయిల్ దేశాలతో పాటు గ్రీస్, యూరోప్ వంటి దేశాలలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, నైపుణ్యత, అనుభవం కలిగిన వారి కొరకు ఆయా దేశాలు సంప్రదిస్తున్నాయని తెలిపారు. అర్హత, నైపుణ్యత గల వారికి ఆయా దేశాలలో వారానికి 35 గంటల పని ఉంటుందని, దాదాపు 2 లక్షల రూపాయల వరకు వేతనం వస్తుందని తెలిపారు. ఈ క్రమంలో యువతకు ఉపాధి కల్పించడంలో మందమర్రి ప్రాంతంలో శిక్షణ కేంద్రం ప్రారంభించడం సంతోషంగా ఉందని, జూన్ 10వ తేదీ నుండి ఉదయం 4 గంటలు, సాయంత్రం 4 గంటలు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నర్సింగ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వంటి అనేక రంగాలలో నైపుణ్యత గల అభ్యర్థుల కోసం అవకాశాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం టామ్ కామ్ సంస్థకు 90 కోట్ల రూపాయలు అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మందమర్రి నుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తరువాత బ్యాచ్ కు ఆదర్శంగా మారాలని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు వెళ్లాలని, చిత్తశుద్ధితో పనిచేసి డబ్బులు సంపాదించుకోవాలని, మనతో పాటు మరింత మందికి అభివృద్ధి చెందే అవకాశం కల్పించి చేయూత అందించాలని తెలిపారు. మనం కష్టపడి సంపాదించి ఖర్చు పెడితే గౌరవం ఉంటుందని, మన కుటుంబాన్ని సక్రమంగా చూసుకోవచ్చని తెలిపారు. పారిశ్రామిక శిక్షణా సంస్థ, సింగరేణి సంస్థల ద్వారా అనేక మంది శిక్షణ పొంది, అప్రెంటిస్ పూర్తి చేసి అనుభవం పొందుతున్నారని, ఏకాగ్రతతో విదేశీ భాషను నేర్చుకొని విదేశాలలో పనిచేసే అవకాశం సంపాదించుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో ఉన్న అవసరాలకు అనుగుణంగా అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, యువత తమ వివరాలను నమోదు చేసుకొని శిక్షణ పొందాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో పనిచేస్తున్న మన దేశ పౌరులతో మాట్లాడినప్పుడు తాను చేసే పనికి, వచ్చే జీతానికి సంతోషంగా ఉందని, తమ కుటుంబాన్ని సంతోషంగా చూసుకుంటున్నామని తెలిపినట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ పని చేయాలని



ఆలోచనతో ముందుకు వెళ్లాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విదేశాలలో ఉద్యోగ భద్రతతో కూడిన ఉపాధి కల్పించడం జరుగుతుందని, ఆయా దేశాలలో సాంఘిక భద్రత, కార్మిక చట్టాల ద్వారా కార్మికులకు సంతృప్తికరమైన ఉపాధి లభిస్తుందని తెలిపారు. వారానికి 35 గంటల పని ఉంటుందని, నిబంధనల ప్రకారం నైపుణ్యత, అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆయా దేశాలకు సంబంధించి అర్హత గల అభ్యర్థులు ఆ దేశాల భాష నేర్చుకోవాలని, సాంకేతిక నైపుణ్యత అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. శిక్షణ పొందేందుకు వేరే ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానిక యువతకు మందమర్రి మండలంలో అందుబాటులో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# 30 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## : ఎమ్మెల్యే శ్రీగణేష్



ఇంద్రప్రభ, కంటోన్మెంట్, మే 13 : కంటోన్మెంట్ నియోజకవర్గం లోని పేద ప్రజల వైద్య సహాయం నిమిత్తం ప్రభుత్వం నుంచి 30 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం కొంత ఊరటనిస్తుందని ఆశిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, కార్పోరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్ లో వైద్యం అందిస్తుందని, ప్రభుత్వ వైద్యశాలలను వినియోగించుకుని ఆర్థిక భారాలను తగ్గించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ సాయిరాం దేవస్థానం 21వ బ్రహ్మోత్సవాలు.

## ప్రత్యేక పూజలు చేసిన జంపన ప్రతాప్.



ఇంద్రప్రభ, కంటోన్మెంట్, మే 13 : కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్ పల్లి జయనగర్ లోని శ్రీ శివ సాయిరాం దేవస్థానం 21వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు బుధవారం వేద మంత్రోచ్ఛరణ నడుమ శాస్త్రోయుక్తంగా హోమాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పాల్గొని సాయిబాబా, కృషునికి విగ్రహాలకు పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జంపన ప్రతాప్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ఈ గజి బిజి జీవితంలో మనస్సు ప్రశాంతంగా ఉండాలంటే దైవరాధన చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ చైర్మన్ డాక్టర్ భాస్కర్ బాబా, శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, జయనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ గెలల కోత




ఇంద్ర ప్రభ రాయికల్ మే13 రాయికల్ మండలంలోని కిష్టంపేట, ఆలూరు, వస్తాపూర్, బోర్నపల్లి గ్రామాల్లో 2022-23 సంవత్సరంలో నాటిన ఆయిల్ పామ్ తోటలలో ఉద్యాన శాఖ, లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ గెలల కోత చేపట్టారు.కిష్టంపేట గ్రామంలోని రైతులు రైతులు చింతల రాజేశ్వరరెడ్డి తోటలో 6 క్వింటాళ్లు ,తంగెల గంగారాం తోటలో 8క్వింటాళ్ళు , ఆలూరు గ్రామంలోని రైతు ఎలిపెద్ది రాజు తోటలో 3 క్వింటాళ్ళు, వస్తాపూర్ గ్రామంలోని రైతు నారాయణరెడ్డి తోటలో ఒక టన్ను,ఆయిల్ పామ్ గెలల కోత చేశారు రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని, కోతుల బెడద ఉండదు,అకాల వర్షాలకు నష్టం వాటిల్లని పంట.ప్రస్తుతం టన్ను గెలల ధర రూ. 23,500/- గా ఉంది.మొక్కలు మరియు డ్రిప్ సదుపాయంపై సబ్సిడీ కలదు. ఎకరానికి సంవత్సరానికి రూ. 4200/- చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లించబడును. 19993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలల కొనుగోలు చేపట్టబడును. రైతులు పక్వ దశకు వచ్చిన నారింజ రంగు గెలలనే కోయవలెను అని ఉద్యాన అధికారి సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కె. స్వాతి, ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, లోహియా కంపెనీ క్లస్టర్ అధికారి రమేష్, క్షేత్ర సిబ్బంది రాజేష్, కుమార్ డ్రిప్ కంపెనీ సిబ్బంది సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# మాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి

## పూలే విగ్రహ శంకుస్థాపన



కమలాపూర్ మే 13 ఇంద్రప్రభ: కమలాపూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు పూలే విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షులు డాక్టర్ మౌటం కుమారస్వామి అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేయడనైనది. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నవీన్, ఎస్సైలు మధు, దిలీప్, టిపిసిసి ఓబీసీ కోఆర్డినేటర్ తౌటం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్ మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవను కొనియాడనైనది. ఈ కార్యక్రమంలో పోడేటి బిక్షపతి, పరుశరాములు, గూడెపు మొగిలయ్య, మిట్టపల్లి సుభాష్, నరసింహారెడ్డి సమ్మిరెడ్డి, శనిగరం సమ్మయ్య పుల్ల శోభన్, గంధసిరి అనిల్ జన్ను బిక్షపతి, చేరాల రోహిత్ కొత్తూరు ఇంద్రసేన ఆడెపు శ్రీకాంత్, పుల్ల కొమురయ్య, యుగంధర్, పైసా శరత్ వంశీ, కొండ రమేష్ వార్డు మెంబర్లు మార్క అశోక్ మల్లారెడ్డి,పుల్ల శ్రీనివాస్ రామ్ శెట్టి రాజయ్య, పుల్ల ఐలయ్య, ఆవునూరు తిరుపతి, అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక



ఇంద్రప్రభ న్యూస్ మే 13 జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కేంద్రంలో ఈరోజు మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మేడిపల్లి గత సంవత్సరం సాధించిన ఫలితాలకు సంబంధించిన ఫ్లెక్సీ ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో మా కళాశాల కమిటీ చైర్మన్ మార్గం నర్సిరెడ్డి గారిని జనరల్ సెక్రటరీ చెపూరి నాగరాజు సభ్యులు దాసరి శంకర్ గారిని సన్మానం చేయడం జరిగింది ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం విద్యార్థుల కొరకు చేపడుతున్న ఉచిత విద్య ఉచిత పుస్తకాలు మరియు ఈ సంవత్సరం నుండి మధ్యాహ్నం భోజనం కళాశాలలో కూడా ప్రారంభించడం జరుగుతుంది. దీనికి సంబంధించి ప్రతి ఊరిలో దీనికి సంబంధించిన ప్రచారం చేసి ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి ప్రభుత్వం అందించి అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యశీ ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు ఉపన్యాసకులు అనీష్,రాజు సాయి కృష్ణ,విశ్వ ప్రసాద్ రాంబాబు, లక్ష్మణ్, జ్ఞానేశ్వర్ నాగేశ్వరి,రాజశేఖర్, అరుణ్ లు పాల్గొన్నారు

# ఇంటింటా జనగణన సర్వే ప్రారంభం

## ఆధార్, బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పొద్దు

## తహశీల్దార్ అంబటి రజిత



గంగాధర, మే 13 (ఇంద్ర ప్రభ ) : గంగాధర మండలంలోని కురిక్యాల, మధురానగర్ గ్రామాల్లో జనాభా గణన--2027 కార్యక్రమంలో భాగంగా ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ అంబటి రజిత మేడం తెలిపారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబాలకు సంబంధించిన పలు ముఖ్య వివరాలను నమోదు చేస్తున్నారని వెల్లడించారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసర్వేలో భాగంగా ఇంటి యజమాని పేరు, కుటుంబ సభ్యుల సంఖ్య, ఇంట్లో ఉన్న గదుల సంఖ్య, మంచినీటి సౌకర్యం, జీపీ కనెక్షన్ ఉందా లేదా, మరుగుదొడ్డి సౌకర్యం, వాహనాల వివరాలు, టీవీ మరియు ఇంటర్నెట్ కనెక్షన్ వంటి గృహ సంబంధిత సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ వివరాలు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సర్వే అధికారులకు ఆధార్ కార్డు నంబర్లు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాన్ కార్డు వివరాలు ఇవ్వవద్దని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎలాంటి పరిస్థితుల్లోనూ ఓటీపీ లను ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్వహించే ఈ సర్వే పూర్తిగా గృహ సమాచార సేకరణ కోసమేనని, వ్యక్తిగత ఆర్థిక లేదా రహస్య సమాచారాన్ని అడగరని తెలిపారు. గ్రామ ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఏఎస్ఓ చెన్నయ్య, ఆర్ఐ సంతోష్ కుమార్, జీపీఓ నవీన్తో పాటు సర్వే అధికారులు పాల్గొన్నారు.

# గణన--2027పై ఎన్యుమరేటర్లకు

## అవగాహన కల్పించిన ఎంపీడీవో



గంగాధర, మే 13 (ఇంద్ర ప్రభ ) : గంగాధర మండలంలోని ఉప్పర మల్యాల గ్రామంలో జనాభా గణన--2027 కార్యక్రమానికి సంబంధించి బుధవారం ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు గంగాధర ఎంపీడీవో ధమ్మని రాము అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనాభా గణన ప్రక్రియను పారదర్శకంగా ఖచ్చితంగా నిర్వహించే విధానంపై అధికారులు చేసిన సూచనలు ఎంపీడీవో అందించారు. ప్రతి ఇంటి వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ప్రజల వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, విద్య, ఉపాధి తదితర అంశాలను తప్పులేకుండా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని తెలిపారు.అలాగే గ్రామ సర్పంచ్ ముద్దం నగేష్ మాట్లాడుతూ జనాభా గణన దేశ అభివృద్ధికి కీలకమని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఈ గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబాన్ని సమయానికి సందర్శించి పూర్తి వివరాలు సేకరించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు మరియు గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి :

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ :

మంచిర్యాల మే 13, సత్యం స్టాఫ్ రిపోర్టర్ ( ఇంద్రప్రభ న్యూస్ ) :రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, నమ్నూర్, రాపల్లి లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన

## గంగాధర తహసిల్దార్



గంగాధర, మే 13 (ఇంద్ర ప్రభ ) : గంగాధర మండలంలోని గర్శకుర్తి మరియు గట్టుభుత్కూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గంగాధర తహసీల్దార్ అంబటి రజిత బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రికార్డులను పరిశీలించి, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆమె సమీక్షించారు. కేంద్రాలకు వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకం విధానం, హమాలీ, తరలింపు ఏర్పాట్లు, తేమ శాతం నమోదు వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యం విక్రయించే సమయంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ధాన్యం నిల్వ చేసే ప్రదేశాలను పరిశీలించిన తహసీల్దార్, కేంద్రాలలో తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు వంటి మౌలిక వసతులు రైతులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వెంటనే కొనుగోలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రసీదులు ఇవ్వాలని ఆదేశించారు.అలాగే రైతుల ఖాతాల్లో కొనుగోలు చెల్లింపులు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సేతు పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, మే-13, ఇంద్రప్రభ :పీఎం సేతు పథకాన్ని పెద్దపల్లి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. పీఎం సేతు పథకం అమలు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 1000 ఐటీఐలను ఆధునీకరించేందుకు పీఎం సేతు పథకం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం క్రింద 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం 33 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 17 శాతం నిధులు పరిశ్రమలు భరించి ఐటిఐ క్లస్టర్లను ఆధునికరిస్తూ ప్రస్తుత అవసరాలకు తగిన విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో పెద్దపల్లి క్లస్టర్ పరిధిలో ఐటీఐల మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.120 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.80 కోట్లు వ్యయం చేయనున్నట్లు తెలిపారు. అదనంగా పారిశ్రామిక భాగస్వాములు కూడా సుమారు రూ.40 కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పీఎం సేతు అమలుకు హైదరాబాద్, ఓల్డ్ సిటీ, పటాన్‌చెరు, మేడ్చల్, సంగారెడ్డి, పెద్దపల్లి ప్రాంతాలను క్లస్టర్లుగా గుర్తించారని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమలతో అనుసంధానం చేసి ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. పెద్దపల్లి జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేసేందుకు సింగరేణి కాల్లిరీస్ కంపెనీ లిమిటెడ్ , ఎన్టీపీసీ లిమిటెడ్ సంస్థలతో భాగస్వామ్యం కోసం చర్చలు జరుపుతున్నామని అన్నారు. సింగరేణి ఎన్టీపీసీ అధికారులు వారి సంస్థల హెడ్ ఆఫీసులతో చర్చించి అవసరమైన అనుమతులు, నిధుల మంజూరు పొందాలని కోరారు. ఈ పథకం అమలులో భాగంగా ఏర్పాటు చేసే ప్రత్యేక ప్రయోజన వాహకం ద్వారా నిధుల వినియోగం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు రూ.5 కోట్ల చొప్పున సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల కింద వ్యయం చేసే అవకాశముందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న పెద్ద పరిశ్రమల సహకారంతో స్థానిక యువతకు ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా



నైపుణ్యాలు, సుస్థిర ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. యువత నైపుణ్యాభివృద్ధి కోసం ఐటీఐల ఆధునీకరణ అత్యవసరమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్వహణలో పరిశ్రమల ప్రతినిధులు కూడా భాగస్వాములుగా ఉండే విధంగా ప్రత్యేక ప్రయోజన వాహకం వ్యవహరిస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, సింగరేణి సంస్థలు, ఆర్జీ 1, ఆర్జీ 2, ఆర్జీ 3 ,ఎన్టీపీసీ సంస్థల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీవవైవిద్య సంరక్షణతో పర్యావరణ సమతుల్యత సాధ్యం



ఇంద్ర ప్రభ రాయికల్ మే 13 జీవవైవిద్య సంరక్షణతో పర్యావరణ సమతుల్యత సాధ్యమని పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు చెప్పారు. మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లో అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాస పరిశోధన స్థానం శాస్రవేత్తలు ఆహార భద్రత కోసం మొక్కల జీవ భద్రతపై, ఆరోగ్య జీవవైవిద్య పరిరక్షణ, పంటల వైవిధ్యీకరణ, నేల ఆరోగ్యం, స్థిర వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు వై. స్వాతి, యన్. సుమలత, అగ్రి హబ్ రూరల్ కోఆర్డినేటర్ దివ్యశ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులు, సర్పంచ్ ఎంబారి గౌతమి-వెంకటేష్, ఎఫ్.పి.ఓ చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్లు అత్తినేని రాజన్న, తిరుమల శంకర్, దేవేందర్ రావు, రత్నాకర్ రావు, సీఈఓ రాకేష్, రాజేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలకు సర్పంచ్ బెజ్జంకి మోహన్ కు ఆహ్వానం.

## ఫెయిల్ అయిన విద్యార్థి కి ప్రత్యేక శిక్షణ పై అవగాహన



ఇంద్ర ప్రభ రాయికల్ మే 13 ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో రామాజీపేట గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్ కి మంగళవారం నాడు ఎంపీవో రాయికల్ సమక్షంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. మే 13న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించుచున్న నియోజకవర్గ స్థాయి 'సర్పంచుల సమావేశానికి' హాజరు కావలసిందిగా రామాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, సీనియర్ ఉపాధ్యాయులు సి.హెచ్. విజయ్ కుమార్ కలిసి అతనిని కోరారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల భరోసా:ఇటీవల విడుదలైన ఎస్.ఎస్. సి లో ఉత్తీర్లత కాలేకపోయినా విద్యార్థిని ఉపాధ్యాయులు స్వయంగా కలిశారు. విద్యార్థి నిరాశ చెందకుండా సప్లమెంటరీ పరీక్షల్లో విజయం సాధించేలా అతనికి అవసరమైన సూచనలు చేశారు.

# జనసమితి 4వ ప్లీనరికై, హైదరాబాదుకు తరలి వెళ్లిన సిరిసిల్ల జిల్లా జనసమితి నాయకులు, కార్యకర్తలు,కళాకారులు .

రాజన్నసిరిసిల్ల జిల్లా, మే 13,ఇంద్రప్రభ : మంగళవారం రోజున జన సమితి 4 వ ప్లీనరీ కై, తరలి వెళ్లిన సిరిసిల్ల జిల్లా జన సమితి నాయకులు, కార్యకర్తలు కళాకారులు.ప్రయాణ కార్యక్రమ ప్రారంభమున జెండా ఊపి, బస్సు ను ప్రారంభించిన రాష్ట్ర నాయకులు బొజ్జ కనకయ్య,ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి. హైదరాబాద్ కు వెళ్లిన వారిలో...కళాకారుల ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు,రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య,ఉద్యమకారుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాజర్ల బుగ్గయ్య,జిల్లా ఉపాధ్యక్షులు అందె నరేష్,ప్రధాన కార్యదర్శి కంకణాల అంజయ్య, జన సమితి మండల అధ్యక్షులు శివంగల సురేష్,రవి వర్మ,చందుర్తి మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మీరాజం, జిల్లా కోశాధికారి బుర్రి శంకరయ్య, బోయిన్పల్లి మండల అధ్యక్షులు మొగిలోజి లక్ష్మీరాజం,కార్యదర్శి బిల్లా వెంకట్ నరసయ్య,జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఆడేపు ద్వితీయ చందు కీసరి రామచంద్రం, కోనరావుపేట మండల ఉపాధ్యక్షులు జింక శ్రీనివాస్, సీనియర్ నాయకులు మామిండ్ల సత్తయ్య, సామన పెల్లి లచ్చయ్య, గంభీరావుపేట మండల అధ్యక్షులు వనం రాజయ్య,ముస్తాబాద్ మండల అధ్యక్షులు సుద్దాల దేవయ్య,ఎర్రం దేవయ్య,మొదలగువారు వున్నారు.



# ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్యను పెంచాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## కోనరావుపేట మండలం మర్తనపేట, నాగారంలో కొనుగోలు కేంద్రంలో తనిఖీ



కోనరావుపేట, మే -13, ఇంద్రప్రభ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్యను పెంచాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కోనరావుపేట మండలం మర్తనపేట, నాగారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా అని పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం రాశులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు. లారీల ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వెంటనే వాహనాల సంఖ్య పెంచాలని, ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, వాతావరణ శాఖ హెచ్చరికలు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని సూచించారు. ధాన్యం తడవకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తనిఖీలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు...

## - చదువుల తల్లి స్థలం కోసం ఎంపీ అరవింద్ ధర్మదీక్ష

## - జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి



ఇంద్ర ప్రభ రాయికల్ మే13 రాయికల్ పట్టణంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిజామాబాద్ ఎంపీ చేపట్టనున్న ధర్మదీక్షకు ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని కోరారు. చదువుల తల్లి స్థలం కోసం, నవోదయ పాఠశాల మరియు కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలను మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా స్థలం కేటాయించకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలతో విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియాల్సిందిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అరవింద్ ధర్మపురి గారిని అడిగిన వెంటనే వారు పిల్లల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియడం జరిగింది. కానీ స్థలం కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పక్కనే ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటికే నవోదయ పాఠశాల ప్రారంభమై అడ్మిషన్లు కూడా కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. జగిత్యాలలో కూడా సమయానికి స్థలం కేటాయించి ఉంటే ఇప్పటికి పాఠశాల ప్రారంభమై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక నాయకుల నిర్లక్ష్యం వల్ల రెండు సంవత్సరాలుగా విద్యార్థులు నష్టపోతున్నారని, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. విద్యాభివృద్ధిలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ నెల 15వ తేదీ లోపు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని గడువు ఇచ్చామని, ఆలోపు చర్యలు తీసుకోకపోతే జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్మదీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయనున్నారని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజలు, రాయికల్ పట్టణం మరియు మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ భోగ శ్రావణి కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి,రాయికల్ మండల్ అధ్యక్షులు ఆకుల మహేష్, రాయికల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ ధర్మపురి, 11వ వార్డ్ కౌన్సిలర్ పుర్రె శ్రీధర్‌రాజు చైర్మన్ ముత్యం రెడ్డి,కునారపు భూమేష్, రవీందర్ రెడ్డి, వేముల రాము,తోపారపు సురేష్,పటేల్ రాము,సమల్ల సతీష్,సింగని సతీష్,విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం వానిపల్లి గ్రామంలో...

## బస్ షెల్టర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్నసిరిసిల్ల జిల్లా, మే 13,ఇంద్రప్రభ : వేములవాడ అర్బన్ మండలం, గుర్రం వానిపల్లి గ్రామంలో....నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను బుధవారం రోజున ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామస్తులు మరియు ప్రయాణికులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఈ షెల్టర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. గతంలో సరైన నీడ లేక ఎండకు, వానకు ప్రయాణికులు పడిన కష్టాలు నేటితో తీరిపోతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో.. మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వ వైఫల్యం కారణంగానే నీట్ ప్రశ్నాపత్రం లీకై,విద్యార్థుల జీవితాలు అంధకారమయ్యాయి::ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్నసిరిసిల్ల జిల్లా, మే 13,ఇంద్రప్రభ : ?ముస్తాబాద్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యం కారణంగానే నీట్ ప్రశ్నాపత్రం లీకై,విద్యార్థుల జీవితాలు

అంధకారమయ్యాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండల కేంద్రంలో.... ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 23 లక్షల మంది విద్యార్థుల కలలను కేంద్రం చిదిమివేసిందని, పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కేంద్రం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో గ్రూప్-1 వంటి పేపర్లు లీకై,నిరుద్యోగులు నష్టపోయారని, కానీ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 70 వేల ఉద్యోగాలను ఒక్క పేపర్ లీక్ కాకుండా భర్తీ చేసి, తమ సమర్థతను చాటుకుందని తెలిపారు. మోదీ ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టాక,దేశం అన్ని రంగాల్లో వైఫల్యం చెందుతోందని మండిపడ్డారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగాలు పక్కన పెట్టి, చట్టానికి విచారణకు సహకరించాలని సూచించారు. దేశంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజమైన ప్రజా పాలన సాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే.... ప్రజా ప్రభుత్వ లక్ష్యం::ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్నసిరిసిల్ల జిల్లా, మే 13,ఇంద్రప్రభ : పేదల సొంతింటి కలను నిజం చేయడమే... ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం,చిర్లవంచ, గుర్రవానిపల్లె, వేములవాడ పట్టణంలో పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మక్కా రైతుల సమస్యలపై జమ్మికుంట కొత్త మార్కెట్‌లోనే గర్జించిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట మే 13 ఇంద్రప్రభ:జమ్మికుంట పత్తి మార్కెట్‌లోని మార్క్‌ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. మార్కెట్ యార్డులో వేలాది మక్కల బస్తాలు పేరుకుపోవడం, కొనుగోళ్లలో తీవ్ర జాప్యం, అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మక్కా రైతులు తమ పంటను అమ్ముకోలేక రోజుల తరబడి మార్కెట్‌లోనే పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో సుమారు 40 వేల మక్కల బస్తాలు పేరుకుపోయి ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ "రెండు రోజుల్లో ఈ మక్కల బస్తాలను తరలించకపోతే మార్కెట్ యార్డులోనే రైతులతో కలిసి పడుకుంటా. రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోను" అంటూ తీవ్ర హెచ్చరిక చేశారు. రైతుల నుంచి మక్కలను తరలించేందుకు కొందరు డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు రావడం దురదృష్టకరమని పేర్కొన్న ఎమ్మెల్యే, ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హమాలీల కొరతతో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు పూర్తిగా దెబ్బతిన్నాయని మార్కెట్ సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా అదనపు హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని అన్నారు. అనంతరం మార్కెట్ పాలక వర్గం, ఆర్డీఓ, మార్క్‌ఫెడ్ ఐవీ అధికారులు, సిబ్బంది మరియు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలపై సమీక్షించారు. కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. మక్కల తరలింపులో జాప్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎమ్మెల్యే, రైతు కష్టానికి సరైన గౌరవం దక్కేలా పోరాడుతానని హామీ ఇచ్చారు. రైతు కష్టానికి అండగా రైతు హక్కుకు భరోసాగా మార్కెట్‌లో రైతుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.

Printed, Published and owned by: BONALA RAMADEVI, Printed at: INDHRA PRABHA Printers, H.No: 5-99, ALGUNOOR, mdl : THIMMAPUR, Dist : KARIMNAGAR,
Published From : 9-9-129/2, Ramnagar, KARIMNAGAR. 505002, (Telangana), APTEL\2011\37901, Editor : BONALA THIRUMAL,Cell: 7386493385, Email : indraprabhaknr@gmail.com,